
# కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

ఆదివారం 17, ఆగష్టు 2025 | 16 పేజీలు

నేటికి మానవాళి మనుగడకు గీతాపదేశం సన్మార్గంలో ముందుకు తీసుకెళ్తుంది.. అంబరాన్నంటిన శ్రీ కృష్ణాజన్మాష్టమి వేడుకలు.. ముఖ్య అతిథిలుగా హాజరైన మాజీ మంత్రి ఈటల రాజేందర్, ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి, కాంగ్రెస్ నేత ఒడితల ప్రణవ్..

## యాదవుల కుల బాంధవుడు

# శ్రీకృష్ణుడు

2వ పేజీలో...

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త: జమ్మికుంట, హుజురాబాద్ పట్టణాలలోని గీతామందిర్, వేణుగోపాలస్వామి ఆలయాలలో గత రెండు రోజులుగా జరుగుతున్న శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు శనివారం కృష్ణాష్టమి కావడంతో రెండు పట్టణాలలో భక్తులు కృష్ణంవందే జగత్గురుం అంటూ అంత శ్రీ కృష్ణ నామస్మరణతో మారుమ్రోగిపోయాయి. వేద బ్రాహ్మణులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.







## భరతమాత ముద్దుబిడ్డ వాజ్ పేయి

ప్రతిపక్షమంటే ప్రజల పక్షమని నిరూపించిన గొప్ప నేత

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్

వాజ్ పేయి వర్ధంతి సందర్భంగా నివాళి అర్పించిన సంజయ్



కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త: ప్రజాస్వామ్య ఫలాలను అట్టడుగునున్న పేద వాడి వరకు తీసుకెళ్లాలనే శ్యామా ప్రసాద్ ముఖర్జీ, పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ఆలోచనలను, సిద్ధాంతాలను తూ.చ. తప్పకుండా అమలు చేసిన గొప్ప నాయకుడు, మానవతావాది, భరతమాత ముద్దుబిడ్డ వాజ్ పేయి అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కొనియాడారు.

2వ పేజీలో..

## యూరియా కొరత సృష్టించడానికి కేంద్ర ప్రభుత్వం కుట్ర

తెలంగాణకు 50 శాతం యూరియా ఇవ్వాల్సిందే.. ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ ఠాగూర్



2వ పేజీలో..

గోదావరిఖని, ప్రభాతవార్త : తెలంగాణలో యూరియా కొరత సృష్టించడానికి కేంద్రప్రభుత్వం కుట్ర పన్నుతుందని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ ఠాగూర్ ఆరోపించారు. ఆర్ఎఫ్‌సిఎల్‌ను ఎమ్మెల్యే శనివారం సందర్శిం చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ ఠాగూర్ మాట్లాడుతూ ఆర్ఎఫ్‌సిఎల్ లోని అమోనియా ప్లాంట్‌లో తరుచూ సాంకేతిక లోపాలు తలెత్తున్నాయని, నాణ్యత లోపంతోనే అమోనియా లీకేజ్ అవుతుందని అన్నారు.

## ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి మొదటి ప్రాధాన్యత

పట్టణ, గ్రామాల అభివృద్ధి ప్రభుత్వ ధ్యేయం

రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమ పథకాలతో ముందుకు వెళ్తున్నాం

రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

2 లో..



### ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి

# మొదటి ప్రాధాన్యత



**పట్టణ, గ్రామాల అభివృద్ధి ప్రభుత్వ ధ్యేయం**

**రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమ పథకాలతో ముందుకు వెళ్తున్నాం**

**రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రజాసంక్షేమానికి మొదటి ప్రాధాన్యత ఇస్తుందని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అట్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారుచేవెళ్లలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన మంత్రివర్యుల పర్యటనలో హర్షం వ్యక్తం చేసిన ప్రజలుచేవెళ్ల నియోజకవర్గంలో 610 లక్షలతో శనివారం పలు అభివృద్ధి కార్యక్రమాలకు రాష్ట్ర మంత్రులు శంకుస్థాపన చేసి, నూతన భవనాలను ప్రారంభించారు. పంచాయతీరాజ్ శాఖ మంత్రి. ధనసరి అనసూయ సీతక్క , శాసనమండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి , స్థానిక ఎమ్మెల్యే కాల యాదయ్య తో కలిసి రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఈ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. మొత్తం రూ.610 లక్షల వ్యయంతో చేపట్టిన అభివృద్ధి పనులు ప్రజల అభివృద్ధికి దోహదపడతాయని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా జరిగిన సభలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ, "ప్రజల సంక్షేమమే ప్రభుత్వానికి మొదటి ప్రాధాన్యత. గ్రామీణ, పట్టణాభివృద్ధి రెండింటినీ సమపాళ్లలో అభివృద్ధి చేస్తున్నాం. రవాణా, విద్య, ఆరోగ్యం, పౌరసౌకర్యాల విషయంలో ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోంది," అని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, ఎమ్మార్వో, ఎంపీడీవోలు, స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. అభివృద్ధి పనుల పట్ల హర్షం వ్యక్తం చేసిన స్థానికులు మంత్రివర్యులకు ధన్యవాదాలు తెలిపారు.

### యూరియా కొరత సృష్టించడానికి

# కేంద్ర ప్రభుత్వం కుట్ర



**తెలంగాణకు 50 శాతం యూరియా ఇవ్వాల్సిందే**

**రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ ఠాగూర్**

**గోదావరిఖని, ప్రభాతవార్త :** తెలంగాణలో యూరియా కొరత సృష్టించడానికి కేంద్రప్రభుత్వం కుట్ర పన్నుతుందని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ ఠాగూర్ ఆరోపించారు. ఆర్ఎఫ్‌సిఎల్‌ను ఎమ్మెల్యే శనివారం సందర్శిం చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ ఠాగూర్ మాట్లాడుతూ ఆర్ఎఫ్‌సిఎల్‌లోని అమోనియా ప్లాంట్‌లో తరుచూ సాంకేతిక లోపాలు తలెత్తున్నాయని, నాణ్యత లోపంతోనే అమోనియా లీకేజ్ అవుతుందని అన్నారు. రామగుండం ప్రజలు అణుబాంబు క్రింద దినదిన గండంగా బ్రతుకుతున్నారని అన్నారు. నాసిరకం పైపు లైన్‌తో యూరియా కొరత ఏర్పడుతుందన్నారు. రైతులు నాట్లు వేసి యూరియా కొరకు నానా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఇప్పటికి నాలుగు సార్లు షెడ్ డౌన్ చేసి యూరియా ఉత్పత్తికి ఆటకం కలిగిస్తున్నారని ఆరోపించారు. తెలంగాణకు 50 శాతం యూరియా ఇవ్వాల్సి ఉండగా ఇప్పుటి వరకు యూరియా ఇవ్వకుండా రైతులను ఇబ్బందులకు గురిచేయటం సరైంది కాదన్నారు. వీర్లపల్లి గ్రామాన్ని తరలించాలని విజ్ఞప్తి చేసిన పట్టించుకోవటం లేదన్నారు. రామగుండం ఎరువుల కర్మాగారంలో జరుగుతున్న అవినీతిపై సిబిఐకి ఫిర్యాదు చేయనున్నట్లు చెప్పారు. రసాయనాలు ఎరువుల శాఖ మంత్రిని కలిసి రామగుండం ఎరువుల కర్మగారంలో సమస్యలపై వివరించనున్నట్లు చెప్పారు. ఎరువుల కర్మాగారంలో సమస్యలపై సిఇఓ అలోక్ సింఘాల్‌కు వినతిపత్రం అందజేశారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు, అధికారు లు పాల్గొన్నారు.

### జమ్మికుంట, హుజురాబాద్‌లో..

## అంబరాన్నంటిన శ్రీ కృష్ణాజన్మాష్టమి వేడుకలు..

**ముఖ్య అతిథిలుగా హజరైన మాజీ మంత్రి ఈటల రాజేందర్,**

**ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి, కాంగ్రెస్ నేత ఒడితల ప్రణవ్..**

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:** జమ్మికుంట, హుజురాబాద్ పట్టణాలలోని గీతామందిర్, వేణుగోపాలస్వామి ఆలయాలలో గత రెండు రోజులుగా జరుగుతున్న శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు శనివారం కృష్ణాష్టమి కావడంతో రెండు పట్టణాలలో భక్తులు కృష్ణంవందే జగత్గురుం అంటూ అంత శ్రీ కృష్ణ నామస్మరణతో మారుమ్రోగిపోయాయి. వేద బ్రాహ్మణులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం నుండే శ్రావణమాసం నాల్గోవ శనివారం కావడంతో భక్తులు శ్రీ కృష్ణ ఆలయాలు, శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయాలు, లక్ష్మీనర్సింహా స్వామి ఆలయాలకు భక్తులు బారులు తీరారు. శ్రీ కృష్ణ మందిరంలో అత్యధికంగా తరలివచ్చిన మహిళలు భగవద్గీత పారాయాణం పఠించారు. ప్రత్యేక అభిషేకాల అనంతరం తిరుపావ్వడ సేవ, వసంతోత్సవం, తోమాలసేవ అనంతరం 108 రకాల ప్రసాదాలతో కృష్ణ భగవానునికి నివేదన చేసి, నక్షత్ర హారతి ఇచ్చారు. అనంతరం శ్రీ కృష్ణ తులభారం గావించారు. తులభార కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో హజరైయ్యారు. అనంతరం సాయంత్రం 7.00 గంటల ప్రాంతంలో జమ్మికుంట పట్టణంలోని గాంధీచౌక్ వద్ద, హుజురాబాద్ పట్టణంలోని సూపర్ బజార్ కూడలి, గాంధీనగర్, కరెంట్ ఆఫీస్ కూడలిలో ఉట్టికొట్టే కార్యక్రమాలు ఘనంగా ఏర్పాటు చేసారు. హుజురాబాద్‌లో జరిగిన కార్యక్రమానికి స్థానిక బిఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి ముఖ్య అతిథిగా హజరై ఉట్టికొట్టే కార్యక్రమంలో పాల్గొన్నారు. శ్రీ కృష్ణ వేషదారణలో ఉన్న చిన్నారులను ఎత్తుకుని అభినందించారు. ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి స్వయంగా ఉట్టికొట్టే కార్యక్రమంలో నిర్వాహకులతో కలిసి ఉట్టికొట్టడం అందరిని ఎంతగానో ఆకర్షించింది. జమ్మికుంటలోని గాంధీచౌక్‌లో జరిగిన అతిపెద్ద ఉట్టికొట్టుట కార్యక్రమానికి మాజీ మంత్రి, మల్కాజ్‌గిరి ఎంపి ఈటల రాజేందర్, హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఒడితల ప్రణవ్‌లు వేరువేరుగా తమ పార్టీ శ్రేణులతో హజరై ఉట్టికొట్టే కార్యక్రమం వద్ద కొబ్బరికాయలు కొట్టి ప్రారంభించారు. యాదవ సంఘం ఆధ్వర్యంలో వేరువేరుగా ఈటల రాజేందర్‌కు, ఒడితల ప్రణవ్‌బాబులకు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఒడితల ప్రణవ్ మాట్లాడుతూ కృష్ణాష్టమి వేడుకలలో పాల్గొనడం తనకు ఆనందంగా ఉందని, ఉదయం ఇంట్లో జరిగిన కృష్ణాష్టమి వేడుకలల్లో పాల్గొనడం జరిగిందన్నారు. శ్రీ కృష్ణ భగవానుడు యాదవుల కుల బాంధవుడని, కృష్ణ పరామత్మని గూర్చి యావత్తు ప్రపంచంలో ఆయన చేసిన గీతాపదేశం నేటికి మానవాళి మనుగడలో సన్మార్గంలో ముందుకు తీసుకెళ్తుందన్నారు. జమ్మికుంట పట్టణంలో ఉట్టికొట్టే కార్యక్రమానికి వేలాదిగా తరలివచ్చిన ఈ భక్తజనం కృష్ణుని జన్మస్థానం ద్వారక నగరాన్ని గుర్తుకు తెస్తుందని, ఇంత ఘనంగా నిర్వహించడం, ఈ కార్యక్రమానికి హాజరవడం సంతోషంగా ఉందన్నారు. ఉట్టికొట్టే కార్యక్రమాన్ని నిర్వహించిన నిర్వాహకులను ప్రణవ్ అభినందించారు. శ్రీ కృష్ణుని వేషాదారణలో వచ్చిన చిన్నారులను ప్రణవ్ దగ్గరకు తీసుకుని వారితో ముచ్చటించడం చూపరులను ఎంతగానో ఆకట్టుకుంది. ఉట్టికొట్టే కార్యక్రమాన్ని అరగంటపాటు ఒక వైపు నిల్చోని వీక్షించారు. శ్రీ కృష్ణ జన్మాష్టమి సందర్భంగా వేడుకలు నిర్వహిస్తున్న నిర్వాహకులకు, నియోజకవర్గ ప్రజలకు శ్రీ కృష్ణ జన్మాష్టమి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట మున్సిపల్ కమీషనర్ మహ్మద్ అయాజ్, పట్టణ సిఐ రామకృష్ణగౌడ్, రాష్ట్ర బిఆర్ఎస్ పార్టీ కార్యదర్శి బండ శ్రీనివాస్, హుజురాబాద్ మున్సిపల్ మాజీ చైర్మన్ గందె రాధిక శ్రీనివాస్, శంతన్‌రెడ్డి, నరోత్తం రెడ్డి, రవీందర్‌రావు, కాంగ్రెస్ పార్టీ నేతలు సుంకరి రమేష్, మొలుగూరి సదయ్య, దేశిని కోటి, యండి సలీం, పాతకాల అనిల్, అబ్బరవేన రాజు, కొమ్ము అశోక్, రమేష్, జిల్లల తిరుపతిరెడ్డి, పిడుగు భాగ్య, శ్రీనివాస్‌లతో పాటు పలువురు కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





### భరతమాత

# ముద్దుబిడ్డ వాజ్ పేయి

**ప్రతిపక్షమంటే ప్రజల పక్షమని నిరూపించిన గొప్ప నేత**

**కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్**

**వాజ్ పేయి వర్ధంతి సందర్భంగా నివాళి అర్పించిన సంజయ్**

**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:** ప్రజాస్వామ్య ఫలాలను అట్టడుగునున్న పేద వాడి వరకు తీసుకెళ్లాలనే శ్యామా ప్రసాద్ ముఖర్జీ, పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ఆలోచనలను, సిద్ధాంతాలను తూ.చ. తప్పకుండా అమలు చేసిన గొప్ప నాయకుడు, మానవతావాది, భరతమాత ముద్దుబిడ్డ వాజ్ పేయి అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కొనియాడారు. స్వార్థ ప్రయోజనాల కోసం చిల్లర రాజకీయాలు చేస్తూ ప్రభుత్వ విధానాలను గుడ్డిగా వ్యతిరేకిస్తున్న ప్రతిపక్షాలున్న ఈరోజుల్లో... అందుకు భిన్నంగా ప్రతిపక్షమంటే ప్రజల పక్షమని నిరూపిస్తూ దేశ ప్రయోజనాల విషయంలో రాజకీయాలను పక్కనపెట్టి పాలక పక్షానికి సహకరించిన చరిత్ర వాజ్ పేయిదేనన్నారు. భారత మాజీ ప్రధానమంత్రి, భారత రత్న అటల్ బిహారీ వాజ్ పేయి వర్ధంతి సందర్భంగా శనివారం కరీంనగర్ లోని ఎంపీ కార్యాలయంలో బీజేపీ నేతలతో కలిసి వాజ్ పేయి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం బండి సంజయ్ మీడియాకు ప్రకటన విడుదల చేశారు. పదవుల కోసం ఎంతటికైనా దిగజారే వ్యక్తులు, పార్టీలున్న ఈరోజుల్లో..... అందుకు భిన్నంగా నమ్మిన సిద్ధాంతం కోసం, విలువల కోసం కేంద్ర మంత్రి, ప్రధానమంత్రి వంటి అత్యున్నత పదవులనే త్రుణ ప్రాయంగా వదిలేసుకున్న మహా నాయకుడు వాజ్ పేయి"అని కొనియాడారు. 2 ఎంపీ సీట్లకే పరిమితమైన బీజేపీని అలుపెరగని పోరాటం చేసి ప్రభుత్వంలోకి తీసుకురావడంతోపాటు మూడుసార్లు ప్రధాని పదవిని చేపట్టిన నేత వాజ్ పేయి అని పేర్కొన్నారు. తొలిసారి ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన వాజ్ పేయి ప్రభుత్వం పార్లమెంట్ బలనిరూపణలో ఏఐడీఎంకే అధినేత జయలలిత మద్దతు ఉపసంహరించుకోవడంతో ఒకే ఒక్క ఓటు తక్కువై ప్రభుత్వాన్ని కోల్పోయారు. ఆనాడు ఇతర పార్టీల ఎంపీలు బీజేపీలోకి వచ్చేందుకు సిద్ధంగా ఉన్నప్పటికీ.....

అంతకుముందు దేశాన్ని నడిపిన పాలకులు ఎంపీలను కొనుగోలు చేసి ఐదేళ్లపాటు ప్రభుత్వాన్ని నడిపి ప్రజాస్వామ్య విలువలకు పాతరేసిన దాఖలాలున్నప్పటికీ.... నేను ప్రజల వద్దకే వెళ్తనే తప్ప ఇట్లాంటి నీతిమాలిన పనులు చేయబోనంటూ ఏకంగా అత్యున్నత ప్రధానమంత్రి పదవినే వదులుకుని తిరిగి ఎన్నికల్లోకి వెళ్లి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన నిజాయితీపరుడు వాజ్ పేయి"అని తెలిపారు. నిత్యం గాంధీ పేరు చెప్పుకుని రాజకీయ పబ్బం గడుపుకుంటూ ఆయన ఆశయాలను, ఆలోచనలను తుంగలో తొక్కే పార్టీలున్న ఈ రోజుల్లో గాంధీజీ కలలు కన్న రామ రాజ్యం... గ్రామ స్వరాజ్య స్థాపన కోసం నిరంతరం పరితపించి అమలు చేసిన మహానీయుడు వాజ్ పేయి. ఒకనాడు గ్రామాల నుండి పట్టణాలకు వెళ్లాలంటే రోడ్లు బాగోలేక నరక యాతన పడుతున్న ప్రజల బాధలను దూరం చేసేందుకు గ్రామీణ సడక్ యోజనతో దేశంలోని అన్ని మారుమూల గ్రామాలకు రోడ్లు వేసిన ఘనత వాజ్ పేయిదే. స్వర్ణ చతుర్భుజీ పేరుతో 4 లేన్లు, 6 లేన్ల జాతీయ రహదారులను ఏర్పాటు చేసి ప్రజలకు రవాణా మార్గాలను సులభతరం చేసిన దూరద్రుష్టి కలిగిన నాయకుడు. వాజ్ పేయి ఆలోచనలకు అనుగుణంగా నడుస్తూ భారత్ ను విశ్వగురుగా తీర్చిదిద్దుతున్న నాయకుడు ప్రధానమంత్రి నరేంద్రమోదీ అని పేర్కొన్నారు. "ఆనాడు వాజ్ పేయి హయాంలో వీరోచిత కార్గిల్ పోరాటం చేస్తే మోదీ హయాంలో సర్జికల్ స్ట్రయిక్స్, ఆపరేషన్ సింధూర్ తో పాక్ వెన్నులో వణుకు పుట్టించారు. స్వర్ణ చతుర్భుజీతో జాతీయ రహదారుల విస్తరణకు వాజ్ పేయి నాంది పలికితే.. వాటిని పరిపూర్ణం చేసిన మహానేత మోదీ. గత పాలకుల హయాంలో లబ్దిదారులకు రూపాయి విడుదల చేస్తే అందులో 15 పైసలు మాత్రమే అందుతోందని, మిగిలిన పైసలు దళారుల చేతుల్లోకి వెళుతున్న సమయంలో జీరో బ్యాలెన్స్ తో కొట్ల పేదలకు బ్యాంకు అకౌంట్లను తెరిపించి సంక్షేమ ఫలాల నగదును దళారుల ప్రమేయం లేకుండా జమ చేస్తున్న గొప్ప నాయకుడు మోదీ"అని కొనియాడారు.

# ఖాతాదారుల సేవలే గాయత్రి బ్యాంకు లక్ష్యం

-25 సంవత్సరాల కాలంలో కోపరేటివ్ బ్యాంకుల రంగంలో దినదిన అభివృద్ధి
-3428.46 కోట్లతో 66 శాఖలతో గాయత్రి బ్యాంక్ సేవలు
-త్వరలో మరో 15 శాఖలు ఏర్పాటు
-గాయత్రి బ్యాంక్ ఉపాధ్యక్షులు రవికుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:






ఖాతాదారుల సేవలే లక్ష్యంగా పనిచేస్తూ, 25 సంవత్సరాల లో రూ.3428.46 కోట్ల వ్యాపారంతో 66 శాఖలతో అభివృద్ధి పథంలో గాయత్రి బ్యాంకు ఉందని బ్యాంకు ఉపాధ్యక్షులు సోమిశెట్టి రవికుమార్ అన్నారు. శనివారం జరిగిన ది గాయత్రి కోఆపరేటివ్ అర్బన్ బ్యాంకు సర్వ సభ్య సమావేశంలో రవికుమార్ మాట్లాడుతూ బ్యాంకు స్థాపించిన 25 సంవత్సరాల కాలంలో 7 లక్షల 88 వేల మంది వినియోగదారులను కలిగి 3428.46 కోట్ల వ్యాపారంతో మల్టీ స్టేట్ కోఆపరేటివ్ బ్యాంకుగా అవతరించిందని తెలిపారు. బ్యాంక్ అభివృద్ధికి కారణమైన బ్యాంకు ఖాతాదారులకు, సభ్యులకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. 201 బ్యాంకింగ్ కరెస్పాండెంట్స్ని నియమించి వినియోగదారుల చెంతకు బ్యాంకు సేవలను తీసుకొని వచ్చామని వివరించారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో బ్యాంక్ రూ.26 కోట్ల 7 లక్షల నికర లాభాన్ని నమోదు చేసుకొని స్టాటుటరీ ఆడిటర్లచే ఏ క్లాస్ బ్యాంక్ గా వర్గీకరించబడ్డామని తెలిపారు.ఈ ఆర్థిక సంవత్సరాంతానికి 4200 కోట్ల వ్యాపార లక్ష్యాన్ని, లక్ష నూతన ఖాతాధారులను సేకరించే సంకల్పంతో పనిచేస్తున్నామన్నారు.అంతే కాకుండా త్వరలో నూతనంగా 15 బ్రాంచీలు ప్రారంభించుకోవడానికి ఏర్పాట్లు చేస్తున్నామని, తద్వారా మొత్తం 81 బ్రాంచీల నెట్వర్క్కి గాయత్రి బ్యాంకు చేరుకోబోతుందని రవికుమార్ అన్నారు. బ్యాంకు ముఖ్య కార్యనిర్వహణాధికారి వనమాల శ్రీనివాస్ మాట్లాడుతూగడిచిన 25 సంవత్సరాల కాలంలో తమదైన శైలిలో వినియోగదారులకు అనుకూలమైన వేళలలో పారదర్శకమైన సత్వర సేవలందిస్తూ మర్చి నాటికి బ్యాంకు డిపాజిట్లలో 21.30 శాతం వృద్ధి సాధించి 1790 కోట్ల 37 లక్షల డిపాజిట్లను కలిగి ఉందన్నారు. అలాగే ఋణాలలో 28.79 శాతం వృద్ధితో 1353 కోట్ల 32 లక్షల ఋణ నిలువ, 474 కోట్ల పెట్టుబడులను కలిగి, 26 కోట్ల 7 లక్షల నికర లాభాన్ని ఆర్జించి 146 కోట్ల నెట్వర్క్ కలిగి ఉన్నామని తెలిపారు.బ్యాంకు ఖాతాదారుల సేవే లక్ష్యంగా ఏ ఈ పి ఎస్, యూపీఐ, మొబైల్ బ్యాంకింగ్, టోల్‌ఫ్రీ బ్యాంకింగ్, ఐ ఎం పి ఎస్‌వంటిసేవలను అందిస్తున్నామన్నారు.ఇప్పటివరకు 201 బ్యాంకింగ్ కరెస్పాండెంట్ (బి.సి)లను నియమించామని, త్వరలో మరిన్ని గ్రామాలకు బి.సి సేవలను విస్తరింపజేస్తామని తెలిపారు. 202425 ఆర్థిక సంవత్సరంలో 108 ఆన్సైట్ ఏటిఎంల ద్వారా రూ 1287.71 కోట్ల ఏటిఎం లావాదేవీలను, 445.36 లక్షల సంఖ్యలో యు.పి.ఐ లావాదేవీలను నమోదు చేశామని తెలియజేశారు.తమ వంతు సామాజిక బాధ్యతగా బ్యాంకు సేవింగ్ ఖాతాపై 1 లక్ష రూపాయల ప్రమాద భీమా సౌకర్యాన్ని అందించడం జరుగుతుందని ఇట్టి స్కీమ్ ద్వారా ఇప్పటి వరకు ప్రమాదవశాత్తు మరణించిన 566 మంది ఖాతాదారుల కుటుంబాలకు లక్ష రూపాయల చొప్పున అందించి వారి కుటుంబాలకు ఆసరాగా నిలవడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో ప్రమాదవశాత్తు మరణించిన గాయత్రి నిర్భయ సేవింగ్ ఖాతాదారులైన కొలపాక దినేష్, నాగుల భరత్ యొక్క కుటుంబ సభ్యులకు ఒక్కొక్కరికి 1 లక్ష రూపాయల చొప్పున ప్రమాద భీమా చెక్కులను అందించారు. సమావేశంలో బ్యాంకు ఉపాధ్యక్షులు ఎస్.రవి కుమార్, డైరెక్టరైన బి.మల్లేశం, జె.ప్రసాద్, ఆర్. సాంబమూర్తి, వాసాల శ్రీనివాస్, జె.రాజమురళి, ఆర్. సతీష్, బి. కరుణ శ్రీ, బి. పద్మజ, బి. విజయ్, గెల్లి దయాకర్, పాల్గొన్నారు.


## నేరాలు-దారుణాలు

# ముగ్గురు దొంగలను అరెస్టు చేసిన జగిత్యాల రూరల్ పోలీసులు

-పరారీలో మరో నిందితులు
-మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించిన జగిత్యాల డీఎస్పీ రఘు చందర్

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:





జగిత్యాల రూరల్ పోలీస్ స్టేషన్ శనివారం డీఎస్పీ రఘు చందర్ మీడియా సమావేశం ఏర్పాటు చేసి ముగ్గురు దోపిడీ దొంగల ముఠాను అరెస్ట్ చేసినట్లు తెలిపారు జగిత్యాల రూరల్ సీఐ సుధాకర్ రాయికల్ ఎస్సై సుధీర్ రావులకు అందిన సమాచారంతో పోలీస్ బృందం రాయికల్ శివారు మామిడి తోటలో అనుమానాస్పదంగా సంచరిస్తున్న ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని విచారించగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మండలపల్లి గ్రామానికి చెందిన వనం పాపయ్య టీఆర్ నగర్ చెందిన వనం రాము దాసరి రవిగా గుర్తించారు వీరిపై ఇప్పటికే రాయికల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆరు కేసులు నమోదయాయని తెలిపారు అరెస్టు చేసిన నిందితుల వద్ద నుంచి 12 తులాల బంగారం 15 వేల నగదు మూడు సెల్ ఫోన్లు ఒక కారు స్వాధీనం చేసుకున్నారు మీరంతా ఒక ముఠాగా ఏర్పడి జగిత్యాల రాయికల్ మల్యాల భూపాలపల్లి భద్రాచలం పరిసర ప్రాంతాల్లో దోపిడీలు దొంగతనాలకు పాల్పడినట్లు విచారణలో తేలిందని 30కి పైగా కేసుల్లో వీరి ప్రమేయం ఉన్నట్లు గుర్తించామన్నారు ముఠాలో మరో నిందితుడు నిజామాబాద్ జిల్లా బాన్సువాడకు చెందిన జగన్నాథం కృష్ణ పరారీలో ఉన్నాడని అతనికోసం గాలిస్తున్నామని డీఎస్పీ తెలిపారు ఈ సమావేశంలో రూరల్ సీఐ సుధాకర్ ఎస్సైలు సదాకర్ సుధీర్ రావు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు నిందితులను పట్టుకోవడంలో కృషి చేసిన పోలీస్ సిబ్బంది సుమన్ గంగాధర్ లను డీఎస్పీ రఘు చందర్ అభినందించి బహుమతిగా నగదు అందజేశారు

# ఆశ వర్కర్స్ యూనియన్ నూతన అధ్యక్షురాలిగా పద్మ

చిగురుమామిడి, ప్రభాత వార్త:



చిగురుమామిడి మండలంలోనీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఆశ వర్కర్స్ యూనియన్ మహాసభలు నాగెల్లి పద్మ అధ్యక్షతన శనివారం రోజున జరిగాయి. ఈ మహాసభలకి సీఐటీ యూ జిల్లా కార్యదర్శి ఎడ్ల రమేష్, ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి మారెళ్ళ శ్రీలత ముఖ్య అతిథిలుగా హాజరైనారు. చిగురుమామిడి మండల ఆశ వర్కర్స్ యూనియన్ నూతన అధ్యక్షురాలిగా నాగెల్లి పద్మ, ప్రధాన కార్యదర్శి గా బోయిని ప్రియాంక,కోశాధికారిగా అంజలి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి మారెళ్ళ శ్రీలత తెలియచేశారు. సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎడ్ల రమేష్ మాట్లాడుతూ ఆశ వర్కర్స్ సమస్యల కోసం సీఐటీయూ నిరంతరం పోరాటాలు చేసిన చరిత్ర ఉన్నది. ఆశ వర్కర్ల ను కనీసం కార్మికులుగా గుర్తించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమవుతున్నాయని, ఈఎస్ఐ,పీఎఫ్ ప్రమాద బీమా సౌకర్యం, రిటైర్మెంట్ బెనిఫిట్స్ సౌకర్యం, డ్యూటీ చార్జ్, స్థిర వేతనం లేకపోవడం ప్రభుత్వాల నిర్లక్ష్య వైఖరి కి నిదర్శనంగా కనబడుతు న్నాయన్నారు.ఆశా కార్యకర్తలను అనేక ప్రభుత్వాలు నమ్మించి మోసం చేస్తున్నాయి.సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వాలపై పోరాటాలే మార్గమే తప్ప మరో మార్గం లేదు.అందుకని ప్రతి ఆశ కార్యకర్త ప్రభుత్వాలపై తిరుగుబాటు చేసి కార్మిక వర్గ రాజ్య స్థాపన కోసం నిర్మాణపరంగా, రాజకీయంగా, సిద్ధాంతపరంగా చైతన్యవంతులు కావాలని ఈ మహాసభలు నిర్వహించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో చిగురుమామిడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఆశ వర్కర్స్ లక్ష్మీ మ్మ,సుజాత,కల్పన, సునీత, శ్వేత, వివిధ గ్రామాల ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ ధర్మపురి అరవింద్ ను కలిసిన బిజెపి జగిత్యాల జిల్లా నూతన కమిటి సభ్యులు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ ను శనివారం వారి నివాసంలో కలిసిన బీజేపీ నూతన జిల్లా కమిటీ సభ్యులు... నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలియా జేస్తూ పార్టీ బలోపేతనికి కృషి చేయాలనీ స్థానిక సంస్థల ఎన్నికలలో గెలుపే లక్షంగా ఇప్పటి నుండి ప్రణాళిక తయారు చేయాలనీ అని అన్నారు.... ఈ కార్యక్రమం లో జిల్లా అధ్యక్షులు యాదగిరి బాబు మాజీ అధ్యక్షులు పైడిపెల్లి సత్యనారాయణ రావు, ప్రధాన కార్యదర్శులు వడ్డేపల్లి శ్రీనివాస్, నలువాలా తిరుపతి, పిల్లి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు పెద్ద గంగారాం, తుకారాం, గౌడ్, సూరతాని భాగ్య లక్షి మ్మ, సాంబారి కళావతి, ఎర్ర లక్షి మ్మ, బెజ్జరపు లవన్, పీసు రాజేందర్, భూమి రమణ జంబర్తి రాజేందర్, పాల్గొన్నారు

# చికిత్స పొందుతూ యువకుడి మృతి

ఎండపల్లి, ప్రభాతవార్త:

జీవితంపై విరక్తి చెంది క్రిమిసంహారకమందు సేవించి, ఆసుపత్రిలో చికిత్స పొందుతూ యువకుడు మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది, వెల్గటూర్ ఎస్సై ఉమాసాగర్ కథనం మేరకు గొల్లపల్లి మండలం దమ్మన్నపేట గ్రామానికి చెందిన అంగడి రాజు(26) తన భార్యతో జరిగిన గొడవల కారణంగా మనస్థాపానికి గురై, జీవితంపై విరక్తి చెంది గురువారం రోజున ఎండపల్లి గ్రామ శివారులో పురుగుల మందు తాగగా, చికిత్స నిమిత్తం వన్ ఆసుపత్రి, కరీంనగర్ కు తరలించగా అక్కడ చికిత్స పొందుతూ శనివారం మృతిచెందాడని,మృతుడి తండ్రి అంగడి చంద్రయ్య ఫిర్యాదు మేరకు వెల్గటూర్ ఎస్సై ఉమాసాగర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు

# చికిత్స పొందుతూ యువకుడు మృతి

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:



మనస్థాపంతో ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన హుజురాబాద్ పట్టణానికి చెందిన పంజాల కృష్ణ (36) అనే యువకుడు చికిత్స పొందుతూ శనివారం తెల్లవారుజామున మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఈనెల 3వ తేదిన పట్టణానికి చెందిన పంజాల కృష్ణ అనే యువకుడు తనకు వనం హరీష్ 25 లక్షల రూపాయలు ఇవ్వాలని, వడ్డీ ఇవ్వకుండా ఇబ్బంది పెడుతుండడంతో మనస్థాపానికి గురై హుజురాబాద్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. సమాచారం తెలుసుకున్న బంధువులు వెంటనే అతడిని హుజురాబాద్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో జమ్మికుంట, హన్మకొండ లలోని ప్రైవేట్ ఆస్పత్రులలో చికిత్స పొందినప్పటికి పరిస్థితి మెరుగు కాకపోవడంతో హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రికి తీసుకొని వెళ్లారు. అక్కడ చికిత్స పొందుతూ శనివారం తెల్లవారుజామున మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. కాగా మృతుని భార్య హర్షిత ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# ప్రభుత్వాలు ఎన్ని మారిన పట్టించుకోని పాలకులు

### వర్షాకాలం వచ్చిందంటే తప్పని తిప్పలు

**మేడిపల్లి, ప్రభాతవార్త :** ప్రభుత్వాలు ఎన్ని మారినా... అధికారుల దృష్టిలో ఉన్నా... కొండాపూర్ గ్రామ చెరువు పరిస్థితి ఎవరికి పట్టడం లేదు. వర్షాకాలం వచ్చిందంటే చాలు ఈ చెరువు నిండి మత్తడి దూకడంతో ప్రజలకు తిప్పలు తప్పడం లేదు. మేడిపల్లి మండల కేంద్రం నుండి కూతవేటు దూరంలోనే ఉన్న కొండాపూర్ గ్రామ చివరిలో గల చెరువు మత్తడికి మోక్షం కలుగడం లేదు. శుక్రవారం రాత్రి నుండి కురుస్తున్న వర్షానికి గ్రామంలో గల పెద్ద చెరువు నిండి మత్తడి దూకుతుండడంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతుంది. వర్షాకాలం వచ్చినా ప్రతి సారి ఉమ్మడి మేడిపల్లి మండల గ్రామాల ప్రధాన రహదారి అయినటువంటి కొండాపూర్ గ్రామం మీదుగా విలయతబాద్, కాచారం, వెంకటరావుపేట, రాగోజీపేట ఒడ్యాడ్ వరకువెళ్లే ప్రయాణికులు, కొండాపూర్ గ్రామంలోని రైతులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గతంలో వేములవాడ శాసనభ్యులుగా ఉన్న రమేష్ బాబుకి ఎన్నో వినతి పత్రాలు ఇచ్చిన కానీ పట్టించుకున్న దాఖలాలు లేవు. ప్రస్తుతం ఉన్న శాసన సభ్యులు ఆది శ్రీనివాస్ దృష్టికి తీసుకువెళ్ళితే



అధికారంలోకి వచ్చినా కొత్తలో కొంత సానుకూలంగా స్పందించినప్పటికీ ఈ చెరువు విషయంలో శ్రద్ధ చూపడం లేదన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రత్యేక దృష్టి సారించింది సాధ్యమైనంత తొందరగా అక్కడ బ్రిడ్జి నిర్మించి శాశ్వత పరిష్కారం చూపాలని గ్రామస్తులు, రైతులు, వాహనదారులు కోరుతున్నారు.

# ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

**కోరుట్ల, ప్రభాతవార్త :**



పట్టణంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని జాతీయ రహదారిపై గల శ్రీకృష్ణ దేవాలయంలో



ఉదయం నుంచి ప్రత్యేక పూజలు, అభిషేకార్చనలు చేపట్టారు. ఆలయంలో పెద్ద సంఖ్యలో మహిళలు, భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. శ్రీకృష్ణ ఆలయంతో పాటు ఆలయాల్లో సైతం శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు నిర్వహించారు. అనంతరం రాత్రి ఏబీవీపీ బీజేవైఎం బిజెపి యువకులు పట్టణంలో ఏర్పాటు చేసిన ఉట్టిలను కొట్టి ఆనందంగా గడిపారు. పెద్ద సంఖ్యలో ప్రజలు ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని తిలకించి ఆనందంగా గడిపారు.

# మాదన్నపేట గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలి

-- పరకాల డిపో మేనేజర్ కు వినతి పత్రం



**కమలాపూర్, ప్రభాత వార్త:** కమలాపూర్ మండలం మాదన్నపేట గ్రామస్తులు పరకాల డిపో మేనేజర్ కు బస్సు సౌకర్యం కల్పించాలని వినతి పత్రం సమర్పించారు. మాదన్నపేట గ్రామం శనిగరం, గునిపర్తి గ్రామాల మధ్యలో ఉన్నందున, బస్సు సౌకర్యం లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. పరకాల, హన్మకొండ ప్రాంతాలకు వెళ్లాలంటే చాలా ఇబ్బందులు పడాల్సి వస్తోంది. కావున పరకాల నుండి వయా శనిగరం, మాదన్నపేట, గునిపర్తి, అంబాల మీదుగా హన్మకొండకు బస్సు సర్వీస్ కల్పించి నడపాలని కోరారు. ఈ వినతి పత్రాన్ని కత్తి రమేష్, బీసీ సంక్షేమ సంఘం కమలాపూర్ మండల అధ్యక్షులు తడక రమేష్, మొకిన రాజయ్య, మహిళా సంఘం సభ్యులు పల్లె రమాదేవి, రజిత, వినోద, స్వరూప, తేజస్విని, ఓదెల లక్ష్మి, మౌనిక తదితరులు పాల్గొని సమర్పించారు. వారు ప్రజా సౌకర్యార్థం ఈ బస్సు సౌకర్యాన్ని కల్పించాలని కోరారు. ఈ బస్సు సౌకర్యం కల్పించడం ద్వారా గ్రామ ప్రజలకు ఎంతో ఉపయోగం ఉంటుందని వారు తెలిపారు. గ్రామస్తులు ఈ బస్సు సౌకర్యం కోసం ఎంతో ఆశగా ఎదురుచూస్తున్నారని, ఈ బస్సు సౌకర్యం కల్పించినట్లయితే గ్రామ ప్రజలకు పరకాల, హన్మకొండ ప్రాంతాలకు వెళ్లడానికి ఎంతో సౌకర్యంగా ఉంటుందని, కావున పరకాల డిపో మేనేజర్ ఈ విషయాన్ని పరిగణలోకి తీసుకుని, బస్సు సౌకర్యాన్ని కల్పిస్తారని గ్రామస్తులు ఆశిస్తున్నారు.

# ప్రశంసాపత్రం పొందిన కంప్యూటర్ ఆపరేటర్

**కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :**



మండల ప్రజా పరిషత్ కోరుట్ల మండలంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం లో కంప్యూటర్ ఆపరేటర్ గా విధులు నిర్వహిస్తున్న ద్యావనపెల్లి రాజేందర్ 79 వ స్వాత్రంత్ర దినోత్సవ సందర్భంగా ఉత్తమ ఉద్యోగి గా ప్రశంసా పత్రం మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా ప్రశంసా పత్రం పొందిన రాజేందర్ ను ఎంపీడీవో రామకృష్ణ, కార్యాలయ సిబ్బంది అభినందించారు.

# అటల్ బిహారి వాజపేయి వర్ధంతి వేడుకలు

-- నివాళులు అర్పించిన ఎంపి ఈటల రాజేందర్

**కమలాపూర్, ప్రభాత వార్త:** మాజీ ప్రధాని, భారతరత్న, స్వర్గీయ అటల్ బిహారి వాజపేయి వర్ధంతిని పురస్కరించుకొని ఈటల రాజేందర్ కమలాపూర్ మండల కేంద్రంలోని తన స్వగృహంలో వాజపేయి చిత్రపటానికి మల్కాజ్ గిరి పార్లమెంటు సభ్యుడు, భారతీయ జనతా పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యులు ఈటల రాజేందర్ పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు. అటల్ బిహారి వాజపేయి భారతదేశపు 10వ ప్రధాన మంత్రి, భారతరత్న పురస్కార గ్రహీత అని, ఆయన దేశానికి చేసిన విశేష సేవలకు గాను భారత ప్రభుత్వం మార్చి 12, 2015లో భారతరత్న పురస్కారాన్ని ప్రకటించిందని ఈ సందర్భంగా ఈటల రాజేందర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నాయకులు అశోక్ రెడ్డి, భారతీయ జనతా పార్టీ జిల్లా అధికార ప్రతినిధి తుమ్మ శోభన్ బాబు, శ్రీరామ్, శ్యామ్, వెంకట్ రెడ్డి, కనుకుంట్ల అరవింద్, శ్రీనివాస్, మోటం సంపత్, భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# కోరుట్ల వార్త



# విద్యుత్ ప్రమాద బాధితుడిని పరామర్శించిన రాష్ట్ర జువ్వాడి కృష్ణారావు

**కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :**




కోరుట్ల మండలంలోని యూసుఫ్ నగర్ గ్రామానికి చెందిన రైతు మరిపెల్లి రాములు విద్యుత్ ప్రమాదానికి గురై చేతును కోల్పోగా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు పరామర్శించారు. ప్రమాద వివరాలు తెలుసుకొని ప్రభుత్వపరంగా సహాయం చేస్తామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు మండల కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు ముక్కెర లింబాద్రి, గుగ్గిల సురేష్ గౌడ్, కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొంతం రాజం, ఎల్లేటి మహిపాల్ రెడ్డి, గోపు సురేష్, రాజేందర్, గంగరాజంలున్నారు.

# వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**కోరుట్ల, ప్రభాతవార్త :**



గత రెండు రోజుల నుండి కురుస్తున్న వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మున్సిపల్ కమిషనర్ రవీందర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం కురుస్తున్న భారీ వర్షాలకు లోతట్టు ప్రాంతాలు శిథిలావస్థలో ఉన్న భవనాలలో నివసించే వారు ఖాళీ చేసి సురక్షి త ప్రాంతాలకు వెళ్లాలన్నారు. భారీ వర్షాల కారణంగా అత్యవసర సేవలకు మున్సిపల్ కార్యాలయంలో హెల్త్ డిస్క్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అనంతరం పట్ట ణంలో మద్దెల చెరువు, తాళ్లచెరువు ప్రాంతాలను పర్యటించి చెరువు ప్రాంతాలలో నీటి ప్రవాహం ఎక్కువగా ఉన్నందున అట్టి ప్రాంతాలకు ఎవరు వెళ్లకుండా బారిగేట్లు ఏర్పాటు చేశామన్నారు. ముందస్తు చర్యల్లో భాగంగా వరద బాధితులకు పునరావాస కేంద్రముగా స్థానిక కటకం సంగయ్య ఫంక్షన్ హాల్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఏదైనా వరద సమస్య ఉంటే మున్సిపల్ కంట్రోల్ రూమ్ నంబర్ 9100039255 ఫోన్ చేసి సమాచారం ఇస్తే 24 గంటలు అందుబాటులో ఉంటామని సూచించారు. కమిషనర్ వెంట మున్సిపల్ అధికారులు, సిబ్బంది తదితరులు ఉన్నారు

# వర్షాల కారణంగా అప్రమత్తంగా ఉండాలి

-వాగులు, గొర్రెలు,వంతెనలపై
నీటి ప్రవాహం ఎక్కువగా ఉన్నపుడు వెళ్ళరాదు
-జిల్లా ఎస్పీ అశోక్ కుమార్
జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:





అకాల వర్షాల కారణంగా ప్రతి ఒక్కరూ ప్రమాదంగా ఉండాలని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ పేర్కొన్నారుజగిత్యాల జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో పలు ప్రాంతాల్లో వరద ప్రభావిత పరిస్థితులను జిల్లా పోలీస్ అధికారులు శనివారం ప్రత్యక్షంగా పరిశీలించారు.జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు, స్థానిక పోలీస్ అధికారులు గోదావరి నది పరివాహక ప్రాంతలు, చెరువులు, వాగులు, వంతెనలు మరియు ప్రధాన రహదారులను సందర్శించి పరిస్థితిని సమీక్షించారు.ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ .. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, వివిధ శాఖలతో సమన్వయం చేసుకుంటూ ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకుంటున్నాము అన్నారు. వర్షాల ప్రభావం, వరద పరిస్థితుల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు ఎప్పటికప్పుడు సామాజిక మాధ్యమాల ద్వారా ప్రజలకు అవగాహన కల్పిస్తున్నాము అని తెలిపారు.అలాగే వివిధ గ్రామాలకు అనుసంధానంగా ఉన్న కల్వర్టు, బ్రిడ్జిలు నీటిమునిగే ప్రమాదం ఉన్నందున, వరద నీటి ఉధృతిని అంచనా వేయకుండా నదులు, వాగులు, కాలువలు, కుంటలు దాటే ప్రయత్నం చేయకూడదు అన్నారు .వర్షాల కారణంగా ప్రజలు అనవసరంగా బయటకు వెళ్లకుండా, జాగ్రత్తలు పాటించాలని సూచించారు.అత్యవసర సహాయం కోసం ప్రజలు 100 నంబర్‌కు కాల్ చేయవచ్చు అన్నారు.

# మంత్రి సీతక్క చేతుల మీదుగాఉత్తమ బిల్ కలెక్టర్ అవార్డు అందుకున్న వెంకయ్య

ప్రభాతవార్త ఏటూర్ నాగారం ఆగస్టు 16:

ఏటూరునాగారం మేజర్ గ్రామపంచాయతీ బిల్ కలెక్టర్ సర్వ వెంకయ్య ఉత్తమ బిల్ కలెక్టర్ అవార్డును అందుకున్నారు.ములుగు జిల్లా కేంద్రంలోని తంగేడు మైదానంలో నిర్వహించిన 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో ఉత్తమ అవార్డుల పంపిణీలో భాగంగా రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క )చేతుల మీదుగా ఉత్తమ బిల్ కలెక్టర్ అవార్డు ప్రశంసా పత్రాన్ని శుక్రవారం వెంకయ్య అందుకున్నారు. ఈ సందర్భంగా వెంకయ్య మాట్లాడుతూ ఈ అవార్డు తమను మరింత బాధ్యతను పెంచిందని ,తన ఎంపికకు కృషి చేసిన ప్రతి ఒక్కరికి ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలియ జేశారు .

# వైభవంగా కృష్ణాష్టమి వేడుకలు

ప్రభాతవార్త ఏటూర్ నాగారం ఆగస్టు 16:

మండల కేంద్రంలోని శ్రీసీతారామచంద్రస్వామి ఆలయంలో శనివారం శ్రీకృష్ణాష్టమి వేడుకలను వైభవంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు నాగేశ్వరరావు శర్మ ఆధ్వర్యంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించి శ్రీకృష్ణుడి విగ్రహానికి పంచామృతాలతో భక్తజన సమూహం నడుమ అభిషేకాలను నిర్వహించా చారు. అనంతరం హరేరామ హరేకృష్ణ, మరియు రామనామముకు ఉన్న విశిష్టతను, శ్రీకృష్ణ జన్మ చరిత్రను, ఇస్కాన్ మండల ఇన్‌వార్జ్ కృష్ణదాస్ భక్తులకు వివరించారు, హరే రామ హరే కృష్ణ నామస్మరణతో ఆలయం మారుమోగింది.సీతారాములకు ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు అనంతరంరామాలయం కమిటీ ఆధ్వర్యంలో ఉట్టికొట్టె కార్యక్రమాన్ని,సంప్రదాయబద్ధంగా ప్రత్యేక పూజలను ఆలయ కమిటీచైర్మన్ అలువాల శ్రీనివాస్, మాజీ చైర్మన్ పోగుల లక్ష్మీ నారాయణలు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలోయువకులు ఉత్సాహంగా పాల్గొని ఉట్టిని కొట్టారు. చిన్నారులు మొదటి, ద్వితీయ, తృతీయ బహుమతులను గెల్చుకోగాఆలయ కమిటీ వారు విజేతలకు బహుమతులను అందజేశారు.

# ప్రజా సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట

-రాజకీయంగా ఎంత ఎదిగిన చందుర్తి మండలాన్ని మర్చిపోను
-ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్
చందుర్తి ఆగస్టు : 16 ప్రభాతవార్త:



ప్రజా సంక్షేమానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని,ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. చందుర్తి రైతు వేదికలో శనివారం అర్హులైన 41 మంది లబ్ధిదారులకు 14 లక్షల 7 వేల విలువ గల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు ప్రయోజనాలకు రాష్ట్ర ప్రభుత్వం పెద్ద పీటవేస్తుందన్నారు. రైతులకు ఎరువులను ప్యాక్స్,ఆగ్రోస్ వంటి కేంద్రాల ద్వారా పంపిణీ చేశామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు మేలు చేసే ప్రభుత్వం అని,ఆనాడు వైస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా,మన్మోహన్ సింగ్ ప్రధానమంత్రి గా ఉన్నప్పుడు రైతు రుణమాఫీ చేస్తేఇప్పుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో లోని ప్రజా ప్రభుత్వం లో ఏక కాలంలో 2 లక్షల రూపాయల రుణమాఫీ చేశామన్నారు. గత ప్రభుత్వ అసమర్థత కారణంగా కొంత మంది రైతులకు రుణమాఫీ కాలేదన్నారుగతంలో వడ గుడ్ల వర్షం పడి పంట నష్టం అయితే ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదన్నారు. కానీ ప్రజా ప్రభుత్వం లో నష్ట పరిహారం చెల్లించడం జరిగిందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి తెలుపు రేషన్ కార్డు ఇవ్వడం జరుగుతుందన్నారు,కేంద్ర ప్రభుత్వం చర్యల వలన యూరియా కొరకేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వనికి పంపించాల్సిన ఎరువుల వాటా పంపడం లేదన్నారు. నరేంద్ర మోదీ కూడా తన మాన్ కి బాత్ లో ఎకరానికి 1 బస్తా వాడాలని చెప్పారు, కానీ కింది స్థాయి నాయకులు ఎరువులు ఏవి అంటున్నారన్నారు. జిల్లా వ్యాప్తంగా ఎక్కడ ఎరువుల ఇబ్బంది ఉన్న అధిగమించే ప్రయత్నం చేస్తాం అన్నారు. కొందరు రైతులను అడ్డు పెట్టుకొని వ్యక్తిగత ఇమేజ్ పెంచుకోవాలని చూస్తున్నారన్నారు. రైతుల పేరుతో రాజకీయాలు చేయడం మనుకోవలన్నారు.యూరియాను కేంద్ర ప్రభుత్వం అనుకున్న దానికంటే తక్కువ సరఫరా చేయడం వల్ల ఇబ్బంది తలెత్తుతుందనారు.అయిన అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండి ఎక్కడ ఇబ్బంది లేకుండా చూస్తున్నారని,రైతులకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నారు.రాజకీయంగా జన్మనిచ్చిన చందుర్తి మండల అభివృద్ధికి కృషి చేస్తానని,ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిసి మన ప్రాంతంలో పలు అభివృద్ధి పనుల పై చర్చించడం జరిగిందన్నారు. చందుర్తి మోత్కూరావుపేట రోడ్డు నిర్మాణానికి అనుమతులు వచ్చాయని ప్రస్తుతం 7 కోట్ల నిధుల ఉన్నాయని, మరో 10 కోట్లు నిధులు అవసరం ఉందని తెలిపారు. త్వరలోనే రోడ్డు పనులు ప్రారంభం అవుతున్నాయన్నారు. రాజకీయాలకు అతీతంగా మన ప్రాంతాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో తీసుకెళ్తున్నని,కేవలం ఎన్నికలప్పుడే రాజకీయాలు చేయాలి అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలన్నారు. పది సంవత్సరాలుగా పడవు పడ్డా ప్రాజెక్టు లను పూర్తి చేస్తున్నాం అన్నారు. మూడు రోజుల క్రితం సాగు నీటి రంగం పై హైదరాబాద్ లో సాగునీటి ప్రాజెక్టుల పై సమావేశం ఏర్పాటు చేసి పలు ప్రోజెక్టుల పై చర్చిండం జరిగిందన్నారు. ఆశిరెడ్డి పల్లి కొత్త చెరువు, సనుగుల ఎర్ర చెరువు పటేల్ చెరువులను అనుసంధానం కాల్వతో అనుసంధానం చేశామన్నారు.కలికోట సూరమ్మ చెరువు ప్రాజెక్టు లాగా ఎర్ర చేరువు పటేల్ చెరువు ను ప్రాజెక్టు లాగా అభివృద్ధి చేసే అవకాశాలు పరిశీలిస్తున్నామన్నారు..తద్వారా చందుర్తి మండలం భూ గర్భ జలాలు పెరిగి రైతులకు సాగు,త్రాగు నీటికి ఇబ్బందులు లేకుండా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో రుద్రంగి ఏఎంసి చైర్మన్ చెల్కల తిరుపతి , వైస్ చైర్మన్ బొజ్జ మల్లేశం,మండల కాంగ్రెస్ అధ్యక్షులు చింతపంటి రామస్వామి నాయకులు గొట్టె ప్రభాకర్, పులి సత్తయ్య, మ్యాకల గణేశ్, దూది శ్రీనివాసరెడ్డి, తదితరులు పాల్గన్నారు.

# టిఆర్ఎస్ కార్యకర్తకు పలువురి పరామర్శ

ములుగు, ఆగస్టు 15, ప్రభాతవార్త :

జెడి మల్లంపల్లి మండలం లోని మంచినీళ్లపల్లి గ్రామంలోని పార్టీ క్రియాశీల సభ్యుడు మొత్కూరి రాజ్ కుమార్ ఆరోగ్య పరిస్థితి బాగా లేనందున వారిని పరామర్శించి వారికి ధైర్యం చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పాలెపు శ్రీనివాస్, టౌన్ ప్రెసిడెంట్ చీదర సంతోష్, మాజీ ఎంపిటిసి మాచర్ల ప్రభాకర్ , జిల్లా యూత్ అధికార ప్రతినిధి రేణికుంట్ల సురేష్, కట్ల గణపతి, జిల్లా యూత్ వింగ్ చోటు మొహమ్మద్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# స్వతంత్ర వేడుకల్లో పాల్గొన్న మాజీ మంత్రి రాజేశం గౌడ్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



హైదరాబాదులో ఎర్రకోట వద్ద నిర్వహించిన 69వ స్వతంత్ర వేడుకలలో మాజీ మంత్రి జీవన్ రెడ్డి పాల్గొన్నారు.సందర్భంగా సంత్ర దినోత్సవ సందర్భంగా పలువురు ప్రజాప్రతినిధులకు నాయకులకు స్వాంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

# శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో మాజీ మున్సిపల్ చైర్మన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ పూజలు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల పట్టణం 36వ వార్డులో శ్రీ లక్ష్మీ నరసింహా స్వామి దేవాలయంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి కల్యాణ మహోత్సవం కార్యక్ర మంలో హాజరై ప్రత్యేక పూజలు చేసిన తాజా మాజీ మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ కార్యవర్గ సభ్యులు నాయకులు, ప్రజలు, తదితరులు, పాల్గొన్నారు.

# ఆధార్ కార్డును ఓటర్ జాబితాకు లింకు చేయాలి

ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా కు లేఖ రాసిన
మాజీ మంత్రి జీవన్ రెడ్డి
జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

ఆధార్ కార్డును ఓటరు జాబితాకు లింక్ చేస్తూ వేర్వేరు ప్రాంతాల్లో రెండు ఓట్లు కలిగి ఉన్న ఓటర్లను గుర్తించి పారదర్శకంగా ఓటర్ల జాబితా రూపొందించి ఎన్నికల నిర్వహణకు తగు చర్యలు చేపట్టాలని మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి శనివారం ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా కు లేఖ రాశారుఈ సందర్భంగా జీవన్ రెడ్డి మాట్లాడుతూభారత దేశంలో పార్లమెంట్ శాసన సభ స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహణకు ఓటరు జాబితాను పారదర్శకంగా రూపొందించి, ఓటర్లు తమ ఓటు హక్కును స్వేచ్ఛపూరిత వాతావరణంలో వినియోగించుకునేలా ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగంలోని 15వ భాగంలో 324 నుండి 329 వరకు ఆర్టికల్స్ పొందుపరచడంతో ప్రపంచ దేశాల్లో భారతదేశ ప్రజాస్వామ్యం పరిఢవిల్లుతోందని ఆనాడు రాజీవ్ గాంధీ అంతకుముందు ఉన్నటువంటి 21 సంవత్సరాల వయసు పరిమితిని 18 ఏళ్లకు తగ్గించి ప్రతి పౌరుడు తన ఓటు హక్కును వినియోగించుకునేలా అవగాహన కల్పించి చైతన్యవర్ధంతోపాటు జాతి కులం మతం ఆధారంగా ఏ పౌరుడికి ఓటుహక్కును నిరాకరించే హక్కు లేదని స్పష్టం చేశారని భారతదేశంలో ప్రతి సంక్షేమ పథకానికి లబ్ధిదారుల ఎంపిక బ్యాంకు ఖాతా పాన్ కార్డులతోపాటు ఇతర అన్ని రకాల గుర్తింపునకు ఆధారంగా భావించే ఆధార్ కార్డును ఎన్నికల కమిషన్ బీహార్ రాష్ట్రానికి సంబంధించి ఓటర్ లిస్ట్ స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ లోగుర్తించిన 11 రకాల ఓటరు గుర్తింపు కార్డుల జాబితాలో చేర్చకపోవటం ఒకవిధంగా పౌరులు తమ ఓటు హక్కును వినియోగించుకోకుండ అడ్డుకోవడమేనని త్వరలో బీహార్ రాష్ట్రంలో నిర్వహించే ఎన్నికల వేళ స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పేరిట ఎన్నికల సంఘం చేపట్టిన ఓటరు జాబితా సవరణలో ఆధార్ కార్డును పరిగణలోకి తీసుకోకుండ సుమారు రూ.65 లక్షల ఓటర్ల పేర్లు తొలగించడం భారత రాజ్యాంగం పౌరులకు కల్పించిన ఓటు హక్కును కాల రాయడమేనని ఈ పరిస్థితులలో భారతదేశ అత్యున్నత న్యాయవ్యవస్థ బీహార్ రాష్ట్రంలో ఎలక్షన్ కమిషన్ తొలగించిన ఓటర్లకు సంబంధించి తొలగింపు కారణాలు వెల్లడించడంతోపాటు పరిశీలనతో ఆధార్ కార్డు ను పరిగణలోకి తీసుకునేవిధంగా తీర్పు ఇవ్వడం హర్షించదగ్గ విషయమన్నారు.

వార్త కథనానికి స్పందన..

# ప్రమాదకరంగా మారిన బ్రిడ్జి మార్గం పరిశీలన

## -రోడ్డు మార్గం మూసివేత

బీర్ పూర్ ప్రభాతవార్త:





జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలంలో తుంగూరు, కండ్లపల్లి గ్రామాల మధ్యలో నిర్మితమైన బ్రిడ్జి ముందర మట్టి తొలగిపోయి ప్రమాదకరంగా మారిందని వార్త పత్రికలో ప్రచురితమైన కథనం "ప్రమాదకరంగా రెండు గ్రామాల మధ్య బ్రిడ్జి మార్గం" అదమరిస్తే అనంత లోకాలకే "అను కథనానికి శనివారం రోజున మండల అధికారులు స్పందించారు. మండల ఎంపీడీవో భీమేష్, ఎస్. ఐ రాజు, మరియు కండ్లపల్లి, తుంగూరు గ్రామాల కార్యదర్శులు మల్లికార్జున్, సురేష్ లు బ్రిడ్జి మార్గాన్ని పరిశీలించి ప్రమాదకరంగా ఉన్నదని నిర్ధారించి ముందస్తుగా బ్రిడ్జి రాకపోకలు జరగకుండా మార్గాన్ని ముసివేయించారు. బ్రిడ్జి ముందర మట్టి తొలగిన ప్రాంతంలో ప్రమాద సూచికలు ఏర్పరిచి రోడ్డు మార్గన్ని చెట్ల కొమ్మలతో బండరాళ్లతో పూర్తిగా మూసి వేయించారు. ప్రమాదకరంగా మారిన రోడ్డు మార్గాన్ని గురించి అన్ని గ్రామాల ప్రజలకు వాట్సాప్ గ్రూప్ లలో సమాచారాన్ని షేర్ చేశారు. ప్రమాదకరంగా ఉన్న బ్రిడ్జి గుండా ఎవరు ప్రయాణించరాదని, ఎటువంటి వాహనాలు వెళ్ళకూడదు అని ముందస్తుగా మండల ప్రజలందరికీ ప్రమాద సూచన సమాచారాన్ని తెలియజేశారు. బ్రిడ్జి పరిస్థితిని గురించి పై స్థాయి అధికారులకు సమాచారాన్ని చేరవేస్తున్నట్టు తెలిపారు. ప్రమాదకరంగా మారిన బ్రిడ్జి మార్గం గురించి గతంలోనూ, ప్రస్తుతం వార్త పత్రికలో కథనంగా ప్రచురించి అధికారుల దృష్టికి వెళ్లే విధంగా కృషిచేసిన వార్తాపత్రిక యజమాన్యానికి మండల ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.జోరు వర్షంలో కూడా అధికారులు తమ విధిని నిర్వహిస్తూ బ్రిడ్జి గుండా వెళ్లే రోడ్డు మార్గం ప్రమాదకరంగా ఉందని తెలియగానే స్పందిస్తూ తగిన రక్షణ చర్యలు చేపడుతు భారీ వర్షాల నేపథ్యంలో ఎటువంటి సమస్య ఉన్న వెంటనే స్పందిస్తామని అన్ని సమయాల్లో అధికారులు అందుబాటులో ఉంటామని తెలుపుతున్న అధికారుల ను ప్రజలు అభినందిస్తూ కృతజ్ఞతలు తెలిపారు.

---

## పూజా కార్యక్రమాలలో పాల్గొన్న బిజేపి రామగుండం ఇన్‌ఛార్జి కందుల సంధ్యారాణి

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



శ్రీ కృష్ణ జన్మాష్టమిని పురస్కరించుకొని శనివారం గోదావరిఖని మార్కండేయ కాలనీలోని శ్రీకృష్ణ టెంపుల్ నిర్వహించిన వేడుకల్లో బిజెపి రామగుండం ఇన్‌ఛార్జి కందుల సంధ్యారాణి పోచం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణం భక్తులతో కిక్కిరిసిపోయి, శ్రీకృష్ణుని జన్మోత్సవం వైభవంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆలయానికి వచ్చిన బీజేపీ నాయకులు కందుల సంధ్యారాణి పోచం దంపతులను ఆలయ కమిటీ తరఫున శాలువాతో ఘనంగా సన్మానించారు. వారి ఆధ్యాత్మిక చైతన్యం, సేవా దృక్పథాన్ని కమిటీ సభ్యులు అభినందించారు.ఆలయ అభివృద్ధిలో వారి సహకారం కోసం కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఎన్టీపీసీ కాజీపల్లి గ్రామంలో నిర్వహించిన బొడ్రాయి ప్రతిష్టాపన కార్యక్రమంలో కందుల సంధ్యారాణి హాజరై పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. గ్రామీణ ప్రజలతో కలిసిమెలిసి ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.

## మాజీ ఎమ్మెల్యే కు శుభాకాంక్షలు తెలిపిన బిజెపి నాయకులు

ఓదెల,ప్రభాతవార్త:

బిజెపి పార్టీ ఓదెల మండలం మాజీ అధ్యక్షులు శనిగరం రమేష్ శనివారం పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణారెడ్డి జన్మదినం సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కు శాలువా కప్పి సన్మానించి శుభాకాంక్షలు తెలిపినారు ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణారెడ్డి జన్మదినం వేడుకలను ఇలానే జరుపుకొని ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండి మరిన్ని ఉన్నత పదవులు పొంది ప్రజలకు అందుబాటులో ఉండి మరిన్ని సేవలు అందించాలని ఆ భగవంతుని కోరుకున్నారు



## అర్హులైన జర్నలిస్టులందరికి ఇండ్ల స్థలాలు ఇప్పిస్తా

### పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు

పెద్దపల్లి, ప్రభాతవార్త:



పెద్దపల్లిలోని అర్హులైన జర్నలిస్టులందరికి విడతల వారీగా ఇండ్ల స్థలాలు ఇప్పిస్తానని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు హామీ ఇచ్చారు. ఇటీవల పెద్దపల్లి జిల్లా కేంద్రం, మండల పరిధిలో పనిచేస్తున్నా జర్నలిస్టులంతా కలిసి జేఏసీ ఏర్పాటు చేసుకున్నారు. జేఏసీ ఆధ్వర్యంలో శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యేను కలిసి వర్కింగ్ జర్నలిస్టుల జాబితాతోపాటుగా పెద్దపల్లి ప్రాంతంలో ఉన్న ప్రభుత్వ స్థలాలకు సంబంధించిన సర్వేనెంబర్‌లతో కూడిన వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణరావు జర్నలిస్టుల ఇండ్ల స్థలాలపై సానూకూలంగా స్పందించారు. జిల్లా ఏర్పాటుకు ముందునుంచి, జిల్లా ఏర్పాటు తరువాత కానీ అనేక సంవత్సరాలుగా జర్నలిస్టులు ఇండ్ల స్థలాల కోసం ప్రభుత్వానికి, ప్రజాప్రతినిధులకు వినతిపత్రాలు అందజేస్తున్నా పట్టాల పంపిణీకి మాత్రం నోచుకోలేదన్నారు. కానీ తమ ప్రజా ప్రభుత్వం, తాము జర్నలిస్టుల పట్ల సానుకూలంగా ఉన్నామన్నారు. పెద్దపల్లి ప్రాంత జర్నలిస్టులకు తప్పకుండా ఇండ్ల స్థలాలను ఇప్పిస్తామన్నారు. వెంటనే పెద్దపల్లి ఆర్డీవో బొద్దుల గంగయ్యకు ఫోన్ చేసి వారం రోజుల్లో పట్టణంలో ప్రభుత్వ భూములు ఎక్కడ ఉన్నాయో సర్వే నిర్వహించి నివేదిక అందజేయాలని ఆదేశించారు. అదేవిధంగా పట్టణంలో భూమి ఉండి ఇండ్లు నిర్మించుకోవాలనుకునే జర్నలిస్టులకు సైతం ఇందిరమ్మ ఇండ్లు కేటాయించటంతో పాటు, ఇంటి నిర్మాణం కోసం తన వంతు సహాయం చేస్తానని హామి ఇచ్చారు. జర్నలిస్టులందరూ ఐక్యంగా కలిసి జర్నలిస్టుల సంక్షేమం కోసం కలిసిరావటం సంతోషకరమైన విషయన్నారు. ప్రభుత్వానికి ప్రజలకు జర్నలిస్టులు వారధిలాగా పనిచేస్తున్నారని, అటువంటి జర్నలిస్టుల సంక్షేమానికి తాము కట్టుబడి ఉన్నామన్నారు. ఈకార్యక్రమంలో జర్నలిస్టుల జేఏసీ సభ్యులు కొట్టె సదానందం, బొల్లబత్తుల రాజేందర్, గుడ్ల శ్రీనివాస్, అంకరి ప్రకాశ్, కీర్తి రమేష్, కాల్వ రమేష్, తిర్రి తిరుపతిగౌడ్, పంది కుమార్, కొల్లూరి గోపాల్, బానాల రాజమల్లు, బెజ్జంకి నరేష్, ఎర్రోజు వేణుగోపాల్, శిలారపు కిషన్, కేతిరెడ్డి పవన్, జంజిరాల లక్ష్మణ్, తిర్రి శంకర్, కత్తెర్ల తిరుపతి, బిర్రు రంజిత్, మర్రి సతీష్‌రెడ్డి, తూర్పాటీ శ్రీనివాస్, తిర్రి సుధాకార్, కత్తెర్ల చందర్, మధు, సాబీర్ పాషా, దుర్గం లక్ష్మణ్, నాగిశెట్టి శ్రీనివాస్, రాంబాబు, కొయ్యడా తిరుపతి, వెంటకేష్, మురుపాక అంజి, తోట సతీష్, మాచర్ల వంశీకృష్ణ, ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.




## పేద కుటుంబాలకు ఆసరాగా కాంగ్రెస్ ప్రభుత్వం

### -సీఎం సహాయనిధి చెక్కులను పంపిణీ చేసిన సుజిత్ రావ్

మెట్‌పల్లి అర్బన్, ప్రభాతవార్త :



పేద కుటుంబాలకు ఆసరాగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాభివృద్ధి సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి సహాయనిధి పేద ప్రజలకు అండగా నిలుస్తున్నదని ముఖ్యమంత్రి సహాయనిధితో ప్రభుత్వం ప్రజలను ఆదుకుంటుందని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా ఆదుకుంటుందని శనివారం టీపీసీసీ డెలిగేట్ సుజిత్ రావు వారి నివాసంలో అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ముఖ్యమంత్రి సహాయనిధి కి సంబంధించిన 8 లక్షల 10 వేల విలువగల చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. అనంతరం సుజిత్ రావు మాట్లాడుతూ ప్రజల అభివృద్ధి సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తుందని అందులో భాగంగానే ప్రజలకు అనారోగ్య సమస్య వల్ల బాధపడుతున్న వారిని ఆర్థికంగా ఆదుకునేందుకు ఆసుపత్రిలో చికిత్స కోసం ఖర్చైనా వైద్య ఖర్చులను ముఖ్యమంత్రి సహాయనిది ద్వారా అందజేయడం జరుగుతుందని అన్నారు ఈ కార్యక్రమం లో మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్,టీపీసీసీ ఫిషర్మన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రుత్త నారాయణ,మెట్ పల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు కుతుబుద్దిన్ పాషా,మల్లాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్ముల చిన్నారెడ్డి,జిల్లా యూత్ కాంగ్రెస్ మీడియా కోఆర్డినేటర్ కూన రాకేష్, మల్లాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి గంధం రాజేశం,మల్లాపూర్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నిమ్మల రాజు,ఇబ్రహీంపట్నం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నల్లూరి సాగర్,కల్లెడ గంగాధర్,మామిడి రాజశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ సేవా అవార్డుఅందుకున్న ధరణీధర్‌కు అభినందనలు

జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త:



79 వ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా ప్రభుత్వ పథకాలు సంక్షేమ కార్యక్రమాలను ప్రజల వద్దకు చేర్చుతూ అభివృద్ధి పథకాల్లో ప్రజలను భాగ స్వాములను చేస్తూ గణనీయమైన సేవలు చేసిన ప్రభుత్వ ఉద్యోగుల ఉత్తమ సేవలను గుర్తిస్తూ రాష్ట్ర మైనారిటీ శాఖ మంత్రి శ్రీ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ చేతుల మీదుగా జిల్లా స్థాయి ఉత్తమ సేవా అవార్డ్ అందుకున్న జగిత్యాల్ జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖలో సీనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న గొట్టం ధరణీధర్ గారికి తెలంగాణ కుమ్మర సంఘం రాష్ట్ర శాఖ అధ్యక్షులు నేదునూరి కనకయ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొల్లూరి అనిల్ కుమార్ రాష్ట్ర కోశాధికారి నమిలకొండ ప్రభాకర్ రాష్ట్ర కార్యదర్శి నాంపల్లి శంకర్ కరీంనగర్ జిల్లా శాఖ తెలంగాణ కుమ్మర సంఘం అధ్యక్షులు నాంపల్లి శ్రీనివాస్ఒక ప్రకటనలో అభినందనలు వ్యక్తం చేశారు.సమాజ సేవలకు గుర్తింపుగొట్టం ధరణీ ధర్ ఉద్యోగ బాధ్యతలతో పాటు తెలంగాణ కుమ్మర సంఘం రాష్ట్ర శాఖ ఉపాధ్యక్షులుగా జగిత్యాల జిల్లా అధ్యక్షులుగా బాధ్యతలు నిర్వహిస్తూ కుమ్మర్ల సామాజిక ఆర్థిక సాంఘిక వికాసానికి సమాజ సేవలో గణనీయమైన సేవలు చేస్తూ బీసీల చైతన్యంలో క్రియాశీలక పాత్ర పోషిస్తూ సంక్షేమ పథకాల్లో ప్రజలను భాగస్వాములను చేసి సమాజ మార్పుకు చేసిన కృషి అభిందనీయమని తెలిపారు.

## భారీ వర్షాల నేపథ్యంలో కంట్రోల్ రూం ఏర్పాటు

*సిరిసిల్ల బ్యూరో, ఆగష్టు 16, ప్రభాతవార్త్తష్టంలో*



భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ సూచనల నేపథ్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ను ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. రానున్న రోజుల్లో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ వెల్లడించిన నేపథ్యంలో సంబంధిత అన్ని శాఖలను అప్రమత్తం చేసినట్లు కలెక్టర్ పేర్కొన్నారు. లోతట్టు ప్రాంతాలలో లో లెవెల్ కాజ్ వే ల వద్ద అప్రమత్త చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. రెవెన్యూ, పోలీస్, విద్యుత్, వ్యవసాయ, హెల్త్, పి.ఆర్, మిషన్ భగీరథ ఇతర శాఖల అధికారులు కంట్రోల్ రూంలో సేవలు అందిస్తున్నారని తెలిపారు. ఈ నెల 16 వ తేదీ నుంచి 18 వ తేదీ వరకు అధికారులు అందుబాటులో ఉండి, వర్షాలు, వరదలతో ఇబ్బంది పడుతున్న ప్రజలకు తగిన సమాచారం అందిస్తారు. సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసుకుని, వరద ప్రభావిత ప్రజలకు సహాయం చేసేలా సేవలు అందిస్తారు. 24 గంటలు ఆయా శాఖల అధికారులు అందుబాటులో ఉంటారని పేర్కొన్నారు. భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ పేర్కొన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ను ఏర్పాటు చేశామని, ఎక్కడైనా ఇబ్బందులు ఉన్నట్లయితే కంట్రోల్ రూమ్ నెంబర్లు టోల్ ఫ్రీ నెంబర్ 1800 233 1495, వాట్సాప్ సెల్ నెంబర్ 9398684240 లను వర్షం, వరద ప్రభావిత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ప్రజలకు సూచించారు. జిల్లా, మండల స్థాయి అధికారులు తమ, తమ హెడ్ క్వార్టర్స్ , క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండాలన్నారు. వర్షాల కారణంగా ఎక్కడైనా ఇబ్బందులు ఉన్నట్లయితే అధికారులు వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని, ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటికి రా వద్దని ఈ ప్రకటనలో పేర్కొన్నారు.




## శుభోదయ స్కూల్లో శ్రీకృష్ణాష్టమి వేడుకలు

*.తంగళ్ళపల్లి,ప్రభాతవార్త*



..తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని శుభోదయ పాఠశాలలో శ్రీ కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూశ్రీకృష్ణుని జీవితం చాలా అమూల్యమైనదని ఆ జీవితం నుండి చాలా విషయాలు మనం నేర్చుకోవచ్చన్నారు. ఏ సమస్యకైనా సొల్యూషన్ శ్రీకృష్ణ గీతలో ఉంటుందని మన జీవితంలో గీత చాలా ఉపయోగకరంగా ఉంటుందని తెలియజేశారు. అనంతరం విద్యార్థులు కృష్ణ,గోపిక వేషధారణలు,సంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ మాధవి లతా రెడ్డి,ప్రీ ప్రైమరీ ఇంచార్జ్ పద్మశ్రీ,సరిత, కీర్తన,స్రవంతి,కవిత,శ్యామల,ప్రగతి పాఠశాల ఇంచార్జ్ లావణ్య,అకాడమిక్ ఇంచార్జ్ సాయి ప్రియ, ఉపాధ్యాయుని,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు..

## దివ్యాంగుల పెట్రోల్ బంక్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

*సిరిసిల్ల బ్యూరో,ఎల్లారెడ్డిపేట, ఆగష్టు 16, ప్రభాతవార్తదివ్యాంగుల*



పెట్రోల్ బంక్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పిలుపు నిచ్చారు. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని బై పాస్ రోడ్ లో ఉన్న డిస్టిక్ అడ్మినిస్ట్రేషన్ ఫిల్లింగ్ స్టేషన్ ను కలెక్టర్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అక్కడ పనిచేస్తున్న దివ్యాంగులతో మాట్లాడి, వారికి ఎదురవుతున్న సాధక బాధలను అడిగి తెలుసుకున్నారు. అలాగే మరింత ముందుకు తీసుకొని వెళ్లడానికి టర్నోవర్ పెంచడానికి అన్ని ప్రభుత్వ వాహనాలను ఇక్కడే డీజిల్ పెట్రోల్ పోయించుకోవాలని అందరికీ సూచించాలని జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీ మ్రరాజం ను ఆదేశించారు. అలాగే అన్ని ప్రభుత్వ, ప్రైవేటు వాహనాలు, వ్యక్తిగత వాహనాలు ఇక్కడ లభించే నాణ్యమైన, డీజిల్ పెట్రోల్ని తీసుకొని దివ్యాంగులకు ఆర్థిక పునరావాసంలో అందరూ భాగస్వాములు అవ్వాలని పిలుపు ఇచ్చారు. అలాగే ఇక్కడ ఉన్న పరిస్థితులను పరిశీలించి వ్యాపార దృక్పథంతో మరింత ముందుకు వెళ్లడానికి తగు ప్రణాళికలు సిద్ధం చేయాలని జిల్లా సంక్షేమ అధికారిని కలెక్టర్ ఆదేశించారు. అంగన్వాడీ కేంద్రం తనిఖీఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల బొప్పాపూర్ లోనిఅంగన్వాడీ కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రంలో లబ్ధిదారులకు అందిస్తున్న సేవలు గురించి ఆరా తీశారు. ఫేషియల్ రికగ్నిషన్ సిస్టం గురించి పనితీరు గురించి అడిగి తెలుసుకున్నారు.. లబ్ధిదారులకు నాణ్యమైన సేవలు అందించాలని జిల్లా సంక్షేమ అధికారిని కలెక్టర్ ఆదేశించారు.

## రాయితీ పై వ్యవసాయ పరికరాలు

*.తంగళ్ళపల్లి,ప్రభాతవార్త.*

.రాయితిపై వ్యస్యాయ పరికరాలన్ని పొందడానికీ రైతులు దరఖాస్తు చేసుకోవాలని తంగళ్ళపల్లి మండల వ్యవసాయాధికారి కే సంజీవ్ శనివారం రోజున ఓ ప్రకటనలో తెలిపారు. 202526 సంవత్సరానికి ఎస్సీ, ఎస్టీ, మహిళా రైతులు,5 ఎకరాల్లోపు ఉన్న చిన్న,సూక్ష్మ రైతులకు 50 శాతం, ఇతర రైతులకు 40 శాతం చొప్పున సబ్సిడీ మీద పరికరాలు అందిస్తామని పేర్కొన్నారు. పనిముట్ల వివరాలు బాటరీ స్ప్రేయర్, పవర్ స్ప్రేయర్, రోటవేటర్, కల్టివేటర్, బ్రష్ కట్టర్ మరియు సీడ్కం ఫర్టిలైజర్ డ్రిల్ అందుబాటులో ఉంటాయని తెలిపారు. రాయితీ పొందడానికీ అర్హతగల రైతులు ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకుని, మట్టి నమూనా పరీక్షలు చేసుకొని ఉండాలి అని అన్నారు. రెండు పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు, ఆధార్, పాస్బుక్, బ్యాంక్ పాస్బుక్ జిరాక్స్, అప్లికేషన్ ఫామ్ జత చేసి ఈ నెల 23వ తేదీలోపు వ్యవసాయ విస్తరణ అధికారులకు రైతులు సమర్పించగలరు అని కోరారు.

## రెండు రోజుల వర్షానికి కూలిన ఇల్లు

*ఇల్లంతకుంట,ప్రభాతవార్త*



మండలములోని తిప్పాపూర్ గ్రామానికి చెందిన బెజ్జంకి బాబు ఇల్లు గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షానికి శనివారం కూలి పోయింది. ఇంట్లో ఉన్న సామాను, నిత్యావసర వస్తువులు తడిసి ముద్దయినట్లు బాధితుడు పేర్కొన్నారు. గ్రామ మాజీ సర్పంచ్ మంజుల రమేష్ తో పాటు గ్రామస్తులు స్పందిం చారు. బాధిత ునికి అండగా నిలిచారు. నిత్యావసర వస్తువులు అందించారు. బాధితుని గూర్చి స్థానిక ఎమ్మెల్యే ఫోన్ లో సమాచారం అందించారు. అన్ని రకాల ఆదుకుంటామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఇందిరమ్మ ఇల్లు మంజూరికి కృషి చేస్తానని ఎమ్మెల్యే పేర్కొన్నట్లు తెలిపారు. మాజీ సర్పంచ్ తక్షణ సాయం కింద 5 వేల నగదు అందించారు.

## ఆత్మీయ సమ్మేళనం

*గంభీరావుపేట, ప్రభాతవార్త:*



పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం శనివారం గంభీరావుపేట మండల కేంద్రంలోని గాయత్రి ఫంక్షన్ హాల్లో ఆత్మీయంగా జరిగింది. పదవ తరగతి 200809 బ్యాచ్ కు చెందిన పూర్వ విద్యార్థులు ఒకచోట కలిసి వారి గత స్మృతులను గుర్తు చేసుకున్నారు. ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకొని చదువు నేర్పిన గురువులకు ఘనంగా సన్మానించారు. పూర్వ విద్యార్థులంతా ఒకే చోటకలుసుకొని ఆప్యాయతలను పంచుకున్నారు.

## పెయింటర్లకు అవగాహన సదస్సు

*ముస్తాబాద్, ప్రభాతవార్త*

రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలంలో సిరి ట్రేడర్స్ యజమాని ఆది లక్ష్మణ్ ఆధ్వర్యంలో జె ఎస్ డబ్ల్యూ పెయింట్స్ వారిచే మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన పెయింటర్స్ కు స్థానిక దత్త సాయి గార్డెన్స్ లో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా జె ఎస్ డబ్ల్యు పెయింట్స్ ప్రతినిధి ప్రణీత్ మాట్లాడుతూ పెయింటర్లకు మరియు కాంట్రాక్టర్లకు పెయింట్స్ వాడకంలో మెలుకువలను వివరించారు. కంపెనీ ద్వారా పెయింటర్లకు వచ్చే స్కీములను, వివిధ రకాల రంగుల నాణ్యతకు, మన్నిక, దీర్ఘ కాలికత కు సంబంధించిన విషయాలను గురించి చెప్పారు. వినియోగదారులతో రంగుల ఎంపిక, నాణ్యత వంటి విషయాలను ఎలా వివరించాలో తెలియచెప్పారు. జెఎస్డబ్ల్యు పెయింట్స్ ద్వారా నెల,త్రైమాసిక, వార్షిక పథకాల ను చెప్పారు. అనంతరం సిరి ట్రేడర్స్ ప్రొప్రైటర్ ఆది లక్ష్మణ్ మాట్లాడుతూ జెఎస్ డబ్ల్యూ పెయింట్స్ కంపెనీ పెయింటర్లకు మరియు కాంట్రాక్టర్లకు పాయింట్స్ రూపంలో మంచి బహుమతులను పొందే అవకాశం ఉందని, పెయింటర్ తనకు రోజువారి కూలీ ద్వారానే వచ్చే డబ్బులు కాకుండా ఈ పాయింట్స్ ను ఉపయోగించుకొని ఇంకా ఎక్కువ డబ్బులు పొందవచ్చునని ఈ అవకాశాన్ని అతి పెయింటర్ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.



## భారీ వర్షానికి కూలిన ఇల్లు

*గంభీరావుపేట,ప్రభాతవార్త:*



రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు గంభీరావుపేట మండలం ముస్తఫా నగర్ గ్రామానికి చెందిన బండ శివకుమార్ ఇల్లు శనివారం కూలింది. నిరుపేద కుటుంబానికి చెంది ఇల్లు కూలడంతో నిలువ నీడ లేకుండా పోయిందని బాధితుడు ఆవేద వ్యక్తం చేశారు. ప్రభుత్వ పరంగా కుటుంబాన్ని ఆదుకోవాలని మాజీ వార్డు సభ్యుడు బండ రమేష్ ప్రభుత్వాన్ని కోరారు.

## ఘనంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు

*గంభీరావుపేట, ప్రభాతవార్త:*



శ్రీ కృష్ణాష్టమి జన్మదిన వేడుకలు శనివారం రాత్రి గంభీరావుపేట మండల కేంద్రంలో ఘనంగా జరిగాయి. కృష్ణాష్టమి పురస్కరించుకొని కృష్ణుడి గోపికల వేషధారణతో ఉట్టి కొట్టే కార్యక్రమం లో ఉత్సాహంగా పాల్గొన్నారు. యాదవ సంఘం ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించగా సంఘానికి చెందిన పలువురు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వర్షాల పట్ల ప్రజలు,అధికారులు అప్రమత్తంగా ఉండాలి

◆ప్రమాదకర పరిస్థితులు ఉంటే టోల్ ఫ్రీ నెంబర్ 966623438కు సమాచారం ఇవ్వండి

◆జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్

సారంగాపూర్ ప్రభాతవార్త:





సారంగాపూర్ మండలం లో రేచపల్లి గ్రామంలో ఊర చెరువు ని శనివారం మండల అధికారుల తో కలిసి పరిశీలించారు.జిల్లాలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ తెలిపారు. భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని యంత్రాంగానికి ఆదేశాలు జారిచేశారు. లోతట్టు, ముంపు ప్రాంతాల్లో ఉన్న ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించడంతోపాటు రోడ్ల పై నీరు చేరిన ప్రాంతాల్లో, బ్రిడ్జిలు, నీటి ఓవర్ ఫ్లో ప్రాంతాల యందు, రవాణా సౌకర్యాలు నిలిపివేయాలని సూచించారు. వాగులువంకలు చెరువుల వద్ద ఉప్పొంగి ప్రవహిస్తున్న నేపథ్యంలో జాలర్లు చేపల వేటకు వెళ్లకపోవడమే ఉత్తమమన్నారు. మాత్రమే ఆయా గ్రామ పంచాయతీల ద్వారా ప్రజలకు తెలియజేయలన్నారు. సానిటేషన్ సమస్యలు తలెత్తకుండా ఏర్పాటు చేయాలని గ్రామ కార్యదర్శులు, మండల అధికారులు ఎమ్మార్వో, ఎస్సై లతో సమన్వయం చేసుకోవాలని తెలిపారు.జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో పలు ప్రాంతాల్లో వరద ప్రభావిత ప్రాంతాల పరిశీలించారుజిల్లాలో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించినం దున అధికారులంతా అప్రమత్తంగా ఉండాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ఆదేశాలు జారీ చేశారు. అధికారులు, ఎంపీడీఓలు, ఫీల్డ్ ఆఫీసర్లు, సిబ్బందిని అప్రమత్తంగా చేస్తూ నిత్యం ఫీల్డ్ లోనే ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. 24 గంటలూ అందుబాటులో ఉండేలా చూసుకోవాలన్నారు. .జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో శనివారం పలు ప్రాంతాల్లో వరద ప్రభావిత పరిస్థితులను జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ ప్రత్యక్షంగా పరిశీలించారు. అధికారులకు కీలక సూచనలు జారీ చేశారు.ఈ సందర్భంగా అధికారులకు కీలక సూచనలు చేశారు. విద్యుత్, రెవెన్యూ, పోలీసు, ఆర్అండ్ బీ, పంచాయితీరాజ్, ఇరిగేషన్ శాఖలను సమన్వయం చేసుకుంటూ ప్రమాదకరంగా ఉండే నాలాలను గుర్తించి ముందస్తు చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. భారీ వర్షాల వల్ల జిల్లాలో మనుషులకు గాని పశువులకు గానీ ఎలాంటి ప్రాణ నష్టం జరగకుండా చూసుకోవాలని తెలిపారు.ఈ మేరకు అధికారులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని హెడ్ క్వార్టర్ ప్రాంతాలను వదిలిపెట్టి వెళ్లకూడదని, అప్రమత్తంగా లేకుంటే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పాఠశాలలు, హాస్టల్స్తో పాటు శిథిలావస్థకు చేరిన భవనాలను గుర్తించి ఖాళీ చేయించాలని, పురాతన భవనాల్లోని సాధారణ పౌరులను కూడా సురక్షిత భవనాలకు తరలించాలన్నారు. ప్రమాదరంగా ఉన్న చెరువులు, ప్రాజెక్టులను పరిశీలించి లీకేజీలు ఉంటే గుర్తించి వెంటనే గుర్తించి మరమ్మతులు చేపట్టాలని ఆదేశించారు. షార్ట్ సర్క్యూట్ జరగకుండా విద్యుత్ శాఖ అధికారులను అప్రమత్తం చేయాలన్నారు. రోడ్లపై విరిగిన చెట్లను ఎప్పటికప్పుడు తొలగించాలని, భారీ వర్షాల నేపథ్యంలో అధికారులు, సిబ్బంది పూర్తి స్థాయిలో ఫీల్డ్ లో ఉండాలని కలెక్టర్ సూచించారు. జగిత్యాల కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని, ప్రమాదకర పరిస్థితి తలెత్తితే టోల్ ఫ్రీ నెంబర్ 966623438 కు సమాచారం అందించాలని పేర్కొన్నారు. ఈ మేరకుప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కంట్రోల్ రూమ్ సేవలు 24 గంటలు అందుబాటులో ఉంటుందని పేర్కొన్నారు. జిల్లా, మండల స్థాయి అధికారులు తమ తమ కార్యాలయాల్లో అందుబాటులో ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. వర్షాల కారణంగా ఎక్కడైనా ఇబ్బందులు ఎదురైతే సమస్యలు పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, నీటిమట్టం పెరుగుతున్న వాగులు-వంతెనలు, చెరువులు దాటకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. జిల్లాలో శుక్రవారం అర్ధరాత్రి నుండి ఎడతెరిపి లేకుండా భారీ వర్షాలు కురుస్తున్నందున చుట్టుపక్కల ప్రాంతాల వారు, గ్రామాల ప్రజలు అందరూ అప్రమత్తంగా ఉండాలని కోరారు. ప్రజలు, రైతులు పశువుల కాపరులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు. వాతావరణ శాఖ సూచనల ప్రకారం భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున అధికారులు ఎలాంటి ప్రాణ నష్టం జరగకుండా చూసు కోవాలనీ, అన్నారు ఈ కార్యక్రమంలో జగిత్యాల రెవెన్యూ డివిజనల్ అధికారి మధుసూదన్ సారంగాపూర్ మండల తహసిల్దార్ వాహిదొద్దిన్, ఎంపిడీఓ గంగాధర్, ఎస్సై గీత, గిర్దావర్ వెంకటేష్, పంచాయతీ కార్యదర్శి సంతోష్ ఆయా అధికారులు పాల్గొన్నారు

# జగిత్యాల వార్త



## కాంగ్రెస్ నాయకుడి కుటుంబాన్ని పరామర్శించిన ప్రభుత్వ విప్

కొడిమ్యాల, ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలోని నాచుపల్లి గ్రామంలో ఈ నెల 7న జరిగిన దారుణ ఘటనలో కాంగ్రెస్ నాయకుడు, ఫ్యాక్స్ చైర్మన్ మెన్నేని రాజా నర్సింగరావు తల్లి హత్యకు గురై మృతిచెందారు. ఈ విషాద సమయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మృతురాలి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా మృతురాలి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే, హత్య జరిగిన తీరుపై కుటుంబ సభ్యులను అడిగి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు చిలువేరి నారాయణ, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గాజుల అజయ్ గౌడ్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు గోల్కొండ రాజు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ముమ్మడి స్వామి, అంతడుపుల జలంధర్, చిర్ర చింటూ, గోవికారి గౌతమ్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## వాజపేయి చిత్ర పటానికి నివాళి అర్పించిన భారత్ సురక్ష సమితి నాయకులు

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



భారతీయ జనతా పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు, మూడు సార్లు ప్రధానమంత్రి గా సేవలందించిన మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజపేయి వర్ధంతి సందర్భంగా భారత్ సురక్ష సమితి నాయకులు శనివారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ కౌన్సిలర్ రాజు , జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కినపెల్లి కాశీనాథ , నారేందుల శ్రీనివాస్, ఎండీ శమియుద్దిన , సిరిపురం గంగారాం, గదును భూమయ్య, కొత్తకొండ బాలయ్య, సంపత్ రావు, అమునగంటి రాజన్న, శిల గంగారాం, తునికి అంజన్న, సిరిపురం గంగారాం తదితులున్నారు.

## భారీ వర్షాల నేపథ్యంలో బీర్పూర్ మండల ప్రజలతో టెలికాన్ఫరెన్స్ కాల్

-గోదావరి తీర ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

-జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్

బీర్ పూర్ ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండలంలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో మండల ప్రజలతో గోదావరి పరివాహక ప్రాంత గ్రామ ప్రజలను ఉద్దేశించి జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ టెలికాన్ఫరెన్స్ కాల్ లో మాట్లాడి వరద ప్రమాదంపై ముందు జాగ్రత్తలు తగు సూచనలు జారీ చేశారు. భారీ వర్షాలు ఉన్న నేపథ్యంలో మండలంలోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కడెం ప్రాజెక్టు గేట్లు ఎత్తుతున్నందున తీరప్రాంత ప్రజలు జాగ్రత్తగా ఉండాలని తెలిపారు.ఎవరికి ఎటువంటి సహాయం కావాలన్నా అధికారులను సంప్రదించాలని నిరంతరం అధికారులు అందు బాటులో ఉండి పరిస్థితులను పర్యవేక్షి స్తున్నారన్నారు..గోదావరి తీర ప్రాంత ప్రజలను ఉద్దేశించి అధికారులు ప్రత్యేక దృష్టి సారించి అప్రమత్తంగా ఉండాలని ఏ సమయంలో సాయం కావాలన్నా అందుబాటులో ఉండాలని తగు జాగ్రత్తలు తీసుకోవాలని శిథిలావస్థలో ఉన్న ఇండ్లలో నివాసం ఉన్న వారిని ప్రభుత్వ భవనాలకు తరలించాలని,అధికారులకు సూచించారు.

## భారీ వర్షాలకు మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

▶ బీర్ పూర్ ఎస్.ఐ రాజు

బీర్ పూర్ ప్రభాత వార్త:

రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో జగిత్యాల జిల్లాలో కూడా భారీ వర్షాలు పడుతున్నందున బీర్ పూర్ మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మండల ప్రజలకు ఎస్.ఐ రాజు సూచించారు. గత రెండు రోజులుగా కురుస్తున్న అతి భారీ వర్షాల వల్ల శ్రీరాంసాగర్ ప్రాజెక్టు నీటిమట్టం పెరిగిందని వరద గేట్లు ఎత్తి గోదావరి నదిలోకి నీటిని వదిలేస్తున్నారని కావున గోదావరి నది పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. మండల నికి సమీపంలో ఉన్న కడెం ప్రాజెక్టు గేట్లను పూర్తి గా ఎత్తివేసి నీటిని గోదావరిలోకి వదిలి వేస్తున్నారని గోదావరి నది పరిసర ప్రాంతాలలోని ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. గోదావరి నది తీర ప్రాంతాలైన తీర ప్రాంత గ్రామాల ప్రజలు రంగసాగర్, మంగేల, కమ్మునూర్, చిత్రవేణి గూడెం, రేకులపెల్లి, చిన్న కొల్వాయి, గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, శిథిలావస్థలో ఉన్న ఇండ్లలో నివసించ రాదని, విద్యుత్ స్తంభాలకు దూరంగా ఉండాలని సూచించారు. అత్యవసర పరిస్థితులలో డయల్ 100 కు కాల్ చేసి వివరాలు తెలపాలని తెలియజేశారు.

## బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడిగా మ్యాదరి అశోక్ నియామకం

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం ధరూర్ గ్రామానికి చెందిన మ్యాదరి అశోక్ జగిత్యాల బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడిగా నియమితు లయ్యారు బీజేపీ పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పని చేస్తూ ఎల్లప్పుడూ పార్టీ కార్యక్రమాలకి అందు బాటులో ఉంటూ సేవలందిస్తున్న అశోకును గుర్తించిన బీజేపీ అధిష్టానం జిల్లా ఉపాధ్యక్షుడిగా నియమిస్తూ ఉత్త ర్వులు జారీ చేసింది తనపై నమ్మకం తో జిల్లా పదవిలో నియమించి తన ఎన్నికకు సహకరించిన ఎంపీ ధర్మపురి అరవింద్ బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు భోగ శ్రావణి ప్రవీణ్ బీజేపీ జిల్లా అధ్యక్షుడు యాదగిరి బాబు మాజీ బీజేపీ జిల్లా అధ్యక్షుడు మోరపల్లి సత్యనారాయణ రావులకు మ్యాదరి అశోక్ కృతజ్ఞతలు తెలిపారు.

## మహిళ కార్యకర్తకు అండగా దావ వసంత సురేష్

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండల రూరల్ మహిళా అధ్యక్షురాలు ఎల్ల లక్ష్మీ అనారోగ్యంతో బాధపడుతుండగా వారిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకొని అన్ని విధాలుగా అండగా ఉంటామని ధైర్యం చెప్పిన జిల్లా తొలి జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్ వారి వెంట రూరల్ మండల అధ్యక్షులు ఆనంద్ రావు నాయకులు రెంటం సత్యన్న ఉన్నారు

# వర్షపు నీరు నిల్వకుండా చర్యలు తీసుకోవాలి

**-రెండు రోజులు అప్రమత్తంగా ఉండాలి**
**-కలెక్టర్ పమేలా సత్పతి**
**-నగరంలో పలు ప్రాంతాలు పరిశీలన**

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:

భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు ఇబ్బంది పడకుండా రోడ్లపై, ఖాళీ స్థలాల వద్ద వర్షపు నీరు నిలవకుండా చర్యలు తీసుకోవాలని, భారీ వర్షాల సూచన నేపథ్యంలో రానున్న రెండు రోజులు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ పమేలా సత్పతి.. అధికారులను ఆదేశించారు. వరద నీరు నిలిచే అవకాశం ఉన్న జిల్లాకేంద్రంలోని కట్టరాంపూర్ పరిధిలోని గౌతమినగర్, అలుగునూర్ చౌరస్తాలను శనివారం నగరపాలిక కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, డీఆర్ఎఫ్(డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్) సిబ్బందితో కలిసి పరిశీలించారు. గౌతమినగర్ లో డ్రైనేజీ లేక రోడ్డుపై, ఖాళీ స్థలాల్లో వరద చేరుతుంది. దీంతో భూముల యజమానులు అభ్యంతరం తెలుపగా.. ప్రజలకు , వాహనదారులకు ఇబ్బంది లేకుండా వరద వెళ్లేలా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు.వర్షాల వేళ నిత్యం అప్రమత్తంగా ఉంటూ..



నాలాలు శుభ్రం చేసి రోడ్లపై చెత్తాచెదారం లేకుండా చూడాలన్నారు. మునిసిపల్, రెవిన్యూ, పోలీస్, ఆర్ అండ్ బి, విద్యుత్, పంచాయతీరాజ్ ఇరిగేషన్ శాఖ అధికారులు రానున్న రెండు రోజుల్లో మరింత అప్రమత్తంగా ఉండాలని అన్నారు. సమన్వయంతో వర్షాల వల్ల ఎదురయ్యే సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. వారి వెంట మున్సిపల్ డీఈ వెంకటేశ్వర్లు, టౌన్ ప్లానింగ్ ఏసీపీ శ్రీధర్, డీఆర్ఎఫ్ సిబ్బంది రెవెన్యూ అధికారులు తదితరులు ఉన్నారు.

# కాంగ్రెస్ పార్టీ మండల స్టీరింగ్ కమిటీ నియామకం

**-మండల ఇంచార్జి పుల్ల రామకృష్ణ**

చిగురుమామిడి, ప్రభాత వార్త:



త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని పటిష్ట పరిచి అన్ని స్థానాల్లో స్థానిక ప్రజా ప్రాతినిధ్యాన్ని పెంచాలని కాంగ్రెస్ పార్టీ చిగురుమామిడి మండల ఇంచార్జి పుల్ల రామకృష్ణ పార్టీశ్రేణులకు పిలుపునిచ్చారు. చిగురుమామిడి మండల కేంద్రంలో శనివారం రోజున నిర్వహించిన పత్రికా విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలన కొనసాగిస్తున్నారని అన్నారు. ప్రభుత్వం చేపడుతున్న ఇందిరమ్మ ఇండ్ల పథకం, రేషన్ కార్డుల పంపిణీ, సన్న బియ్యం పథకం, 200 యూనిట్ల ఉచిత కరెంటు, మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం లాంటి అనేక సంక్షేమ పథకాలతో సామాన్య ప్రజలు ఆనందంగా ఉన్నారని అన్నారు. మరోవైపు మంత్రి పొన్నం ప్రభాకర్ పలు అభివృద్ధి పనులకు కోట్లాది రూపాయలు వెచ్చించి నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి పాటుపడుతున్నారని వారు అన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి మండలంలోని అన్ని గ్రామాలలో ప్రచారం చేస్తూ స్థానిక నాయకత్వం బలపడేలా పార్టీని మరింత పటిష్టం చేయాలన్నారు. ప్రజల్లో ఉన్న ఆదరాభిమానాలతో మండలంలో కాంగ్రెస్ పార్టీ ఎదురులేని శక్తిగా ఎదిగిందని అన్నారు. కార్యకర్తలను సమన్వయపరుస్తూ పార్టీ కార్యకలాపాలను కొనసాగించేందుకు మండల స్టీరింగ్ కమిటీని ఏర్పాటు చేస్తున్నామన్నారు. స్టీరింగ్ కమిటీలో కంది తిరుపతిరెడ్డి (మార్కెట్ కమిటీ చైర్మన్), గీకురు రవీందర్ (మాజీ జెడ్పిటిసి సభ్యులు), చిటుమల్ల రవీందర్ (డిసిసి ప్రధాన కార్యదర్శి), ఐరెడ్డి సత్యనారాయణరెడ్డి (డీసీసీ అధికార ప్రతినిధి), కూతురు రవీందర్ రెడ్డి (సింగిల్ విండో డైరెక్టర్), వంగర మల్లేశం, పిట్టల రజిత (మాజీ సర్పంచులు) పూదరి వేణు గోపాల్, అందె సురేష్, బోయిని వంశీకృష్ణ, కానుగంటి సత్యనారాయణ రెడ్డి సభ్యులుగా ఉంటారు. ప్రత్యేక ఆహ్వానితులు పోలు స్వప్న (మండల మహిళా అధ్యక్షురాలు) బోయిని వేణు గోపాల్ (మండల యువజన అధ్యక్షులు)సోషల్ మీడియా మండల కన్వీనర్ గా గట్టు ప్రశాంత్, కోకన్వీనర్లుగా బుర్ర శ్రీనివాస్, జిల్లెల్ల రమేష్, మిట్టపెల్లి ఆదర్శ్, మార్క రాజు, బోయిని ప్రశాంత్, బొడ్డు ప్రశాంత్ లను నియామకం చేసినట్లు ఆయన తెలిపారు.

# పద్మశాలి సంఘం గ్రామ అధ్యక్షునిగా కోటీశ్వర్ ఏకగ్రీవ ఎన్నిక

శంకరపట్నం, ప్రభాతవార్త:



మండలంలోని తాడికల్ గ్రామంలో శనివారం పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఏక గ్రీవంగా నిర్వహించిన ఎన్నికలో గౌరవ అధ్యక్షుడిగా జక్కని సత్యనారాయణ వద్నాల వాసుదేవ్ అధ్యక్షుడిగా వద్నాల కోటేశ్వర్ ఉపాధ్యక్షుడిగా దుస్స శంకరయ్య, ప్రధాన కార్యదర్శిగా వద్నాల శ్రీనివాస్ కోశాధికారిగా జక్కని రమేష్, సంయుక్త కార్యదర్శిగా ఆడెపు శ్రీనివాస్ ను ఎన్ను కున్నారు. ఈ సందర్భంగా కోటీశ్వరుడు మాట్లాడుతూ తనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు సంఘ సభ్యులకు కృతజ్ఞతలు తెలుపుతూ సంఘం అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ సబ్ ఇన్స్‌ఫెక్టర్ ఆఫ్ పోలీస్‌గా ప్రశంస పత్రం

చిగురుమామిడి, ప్రభాతవార్త :



చిగురుమామిడి మండల ఎస్సై ఆర్ సాయికృష్ణ పోలీస్ శాఖలో అందిస్తున్న ఉత్తమ సేవల్ని గుర్తించిన జిల్లా పోలీస్ ఉన్నత శాఖ శుక్రవారం రోజున జరిగిన 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా ఉత్తమ సబ్ ఇన్స్ పెక్టర్ ఆఫ్ పోలీస్ గా గుర్తించి ప్రశంస పత్రాన్ని మంత్రి శ్రీధర్‌బాబు చేతుల మీదుగా అందుకున్నట్లు ఎస్సై ప్రభాత వార్తకు తెలిపారు. వీణవంక మండలంలో ట్రైనీ ఎస్సైగా అందించిన సేవలతో బాటు ప్రస్తుతం చిగురు మామిడి పోలీస్ స్టేషన్ లో ఎస్సై గా సమర్థవంతంగా విధులు నిర్వహిస్తూ, బొమ్మనపల్లి గ్రామంలో ఒకే రోజు మూడిండ్లలో జరిగిన దొంగతనం కేసులో దొంగలను త్వరగా గుర్తించడంలో చేసిన కృషిని అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, కమిషనర్ ఆఫ్ పోలీస్ గౌస్ ఆలం లు పాల్గొన్నారు. చిగురుమామిడి మండలంనకు తొలి పోస్టింగ్ పై వచ్చిన ఎస్సై సాయికృష్ణ కు అనతి కాలం లోనే ఉత్తమ ఎస్సై గా గుర్తింపు రావడం పట్ల పోలీస్ సిబ్బంది, మండల వివిధ శాఖల అధికారులు, తాజా, మాజీ ప్రజా ప్రతినిధులు అభినందించి హర్షం వ్యక్తం చేశారు.

కరీంనగర్ వార్త

# ఘనంగా కొరివి కృష్ణ స్వామి వేడుకలు

శంకరపట్నం, ప్రభాతవార్త:



మండలంలోని తాడికల్ గ్రామంలో తెలంగాణ ముదిరాజ్ పోరాట సమితి రాష్ట్ర కార్యవర్గం మెదక్ పార్లమెంటరీ కాంటెస్టెడ్ సభ్యులైన న్నీల మదన్న హైదరాబాద్ ప్రథమ పౌరులు ఆదేశాల మేరకు, కొరివి కృష్ణ స్వామి జయంతి వేడుకలను తాడికల్ గ్రామ మాజీ సర్పంచ్ కీసర సుజాత సంపత్ ఆధ్వర్యంలో వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు జోడు బాలరాజు మరియు మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు రానవేని మల్లయ్య ,ఉపాధ్యక్షులు కీసర మొండయ్య, కార్యదర్శి పోలు వెంకన్న , కీసర వెంకీ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పేదఇంటి ఆడబిడ్డ వివాహానికి కాంగ్రెస్ నాయకుల అండ

**-40 వేలు ఆర్థిక సహాయం అందజేత**

తిమ్మాపూర్, ప్రభాత వార్త:



తిమ్మాపూర్ మండల పరిధిలోని మల్లాపూర్ గ్రామానికి చెందిన రాగుల రాధరాజు దంపతులు నిరుపేద కుటుంబం వీరికి ఇద్దరు అమ్మాయిలు. కూలీ పనులు చేస్తూ జీవనాధారం కొనసాగిస్తున్నారు .కాగా వీరి మొదటి కూతురు అఖిల వివాహానికి ఆర్థిక ఇబ్బందులు ఉండడంతో విషయం తెలుసుకున్న అదే గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు రాగుల పర్శరాములు గౌడ్, కర్నెబత్తుల మనోహర్ లతో పాటు మరికొంత మంది దాతల ముందుకు వచ్చి శనివారం ఆ నిరుపేద కుటుంబానికి 40,016 రూపాయలను అందజేశారు .ఆ కుటుంబ సభ్యులు వారికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కర్ణబత్తుల మనోహర్, రాగుల నర్మద, మునీందర్,వెంకటేష్, నవదీప్, తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు

తిమ్మాపూర్, ప్రభాత వార్త:



తిమ్మాపూర్ మండలం వ్యాప్తంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి. రామకృష్ణ కాలనీలోని యాదవ సంఘం ఆధ్వర్యంలో కృష్ణాష్టమి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు కృష్ణుడు గోపికమ్మల వేషధారణలతో ఆనందంగా గడిపారు. ఉట్టి కొట్టి చిన్నారులు సంబరపడ్డారు. మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని కృష్ణునికి పూజలు చేశారు. కార్యక్రమంలో యాద సంఘం మహిళా సంఘం సభ్యురాలు, నాయకులు పాల్గొ న్నారు.

# క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న మాజీ మావోయిస్టు దళ కమాండర్

### కవ్వంపల్లి రవి ఆరోగ్య స్థితిగతులను తెలుసుకున్న మాజీ మంత్రి, పార్లమెంట్ సభ్యుడు ఈటల రాజేందర్



**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:** గత సంవత్సర కాలంగా క్యాన్సర్ వ్యాధితో బాధ పడుతూ, చికిత్స పొందుతున్న మాజీ మావోయిస్టు హుజురాబాద్ దళ కమాండర్ కవ్వంపల్లి రవి, ఆయన దళ సభ్యురాలు రమలను శనివారం సాయంత్రం జమ్మికుంట పట్టణ శివారులోని రవి నివాసంలో హైదరాబాద్ నుండి జమ్మికుంటకు వచ్చిన మాజీ మంత్రి, ప్రస్తుత మల్కాజ్‌గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ రవి ఇంటిలో అరగంటపాటు కూర్చోని ఆయన ఆరోగ్య స్థితి గతులను, ఆర్థిక స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. మనోధైర్యంతో ఉండాలని, మంచి వైద్యం తీసుకోవాలని, వైద్యానికి ఖర్చు ఎంతైన తాను భరిస్తానని ఎంపి ఈటల రాజేందర్ మావోయిస్టు మాజీ నేత రవికి, ఆయన కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు. సంవత్సర కాలంగా క్యాన్సర్ వ్యాధి చికిత్సకై రవి తీసుకున్న వైద్య పరీక్షల రిపోర్టులను మాజీ ఆరోగ్య శాఖ మంత్రిగా ఈటల రాజేందర్ తనదైన శైలిలో పరిశీలించారు. కవ్వంపల్లి రవి జమ్మికుంట మండలం నగురం గ్రామానికి చెందిన వ్యక్తి కావడం. సంవత్సరాల తరబడి అప్పటి పీపుల్స్ వార్, ఇప్పటి మావోయిస్టు పార్టీలో దళసభ్యునిగా చేరి, హుజురాబాద్ ప్రాంత దళకమాండర్‌గా, ఆయన భార్య దళ సభ్యురాలిగా ఉద్యమంలో పనిచేసారు. అప్పటి ఆరోగ్య పరిస్థితుల దృష్ట్యా రవి, ఆయన భార్య జనజీవన స్రవంతిలో కలిసి జీవిస్తున్న తరుణంలో దూరదృష్టవశాత్తు క్యాన్సర్ భారిన పడడంతో ఆయన కుటుంబం ఆర్థికంగా చిన్నాభిన్నమైపోయింది. ఇప్పటికి పలువురు దాతలు అందించిన ఆర్థిక సహకారంతో అంతంత మాత్రంగా ప్రభుత్వ వైద్యం తీసుకుంటున్నాడు. రవి క్యాన్సర్ బారిన నుండి కోల్కోవడానికి మందుల కోసం, ఇతర చికిత్సల కోసం దాతల సహకారం ఆశిస్తున్నారు. ఆయన కుటుంబ ధీన స్థితిని చూసిన ఎంపి ఈటల రాజేందర్ చలించిపోయి, చికిత్సకు ఆర్థికంగా అన్ని విధాల సహకరిస్తానని హామీ ఇచ్చినట్లు మాజీ మావోయిస్టు నేత రవి ప్రభాతవార్తకు తెలిపారు. ఎంపి ఈటల రాజేందర్ శుక్రవారం కమలాపూర్ లోని తన సొంత గ్రామానికి చేరుకుని, శనివారం సాయంత్రం వరకు హుజురాబాద్ నియోజక వర్గంలోని కమలాపూర్, ఇల్లందుకుంట, వీణవంక, హుజురాబాద్ మండలాల పరిధిలోని అనేక గ్రామాలలో ఇటీవల బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తల కుటుంబాలలో మృతి చెందిన కుటుంబాలను ఆయన పరామర్శించడంతో పాటు అనారోగ్యం బారినపడిన పలు కుటుంబాలను ఈటల రాజేందర్ పరామర్శించారు. సుడిగాలిలా రెండు రోజులు నియోజకవర్గంలో ఈటల రాజేందర్ పర్యటించడంతో బిజెపి పార్టీ నాయకులకు, కార్యకర్తలకు స్థానిక ఎన్నికలపై మరింత ఉత్సాహంతో వారిలో జోష్ నిండిపోయింది. స్థానిక ఎన్నికలపై మీడియా అడిగిన ప్రశ్నకు ఎంపి ఈటల రాజేందర్ స్పందిస్తూ కొద్ది రోజుల క్రితమే తమ పార్టీ శ్రేణులకు ఇచ్చిన హామీలకు కట్టుబడి అందరిని గెలిపించుకుంటానని ఆయన స్పష్టం చేసారు. శుక్రవారం సాయంత్రమే నియోజకవర్గంలోని ఐదు మండలాల నుండి బిజెపి పార్టీ శ్రేణులు కమలాపూర్‌లోని ఈటల నివాసంలో మండలాల వారిగా తమ నేత రాజేందర్‌ను కలుసుకుని, నియోజకవర్గంలో ప్రస్తుతం నెలకొని ఉన్న రాజకీయ స్థితిగతులను మాజీ మంత్రి ఈటల రాజేందర్ అడిగి తెలుసుకున్నారు. చాలా మంది నేతలు రెండు రోజులుగా ఆయన వెంట సుడిగాలిలా తిరిగారు. ఈటల రాజేందర్ వెంట బిజెపి జిల్లా నాయకులు ఎర్రబెల్లి సంపత్‌రావు, శీలం శ్రీనివాస్, శ్రీరాం శ్యాం, జీడి మల్లేష్, కొమ్ము అశోక్, విలాసాగర్ వెంకటేష్‌లతో పాటు పలువురు బిజెపి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరైయ్యారు.

# ఘనంగా వాజ్‌పేయి వర్ధంతి వేడుకలు

### వాజ్‌పేయ్ చిత్రపటానికి నివాళులు..



**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:** భారతీయ జనతా పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు అటల్ బిహారి వాజ్‌పేయి వర్ధంతి వేడుకలు బిజెపి పట్టణ అధ్యక్షులు కొలకాని రాజు ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు రాజు మాట్లాడుతూ అటల్ బిహారీ వాజ్‌పేయి దేశ రాజకీయాల్లో అజాత శత్రువుగా పేరు తెచ్చుకున్న మహా నాయకుడని, తాను కవి, వక్తగా తన వ్యాసాలతో, ఉపన్యాసాలతో అధికార, విపక్షాల నేతలను కూడా తన మాటలతో మంత్రముగ్ధులను ఘనంగా అటల్ బిహారీ వాజ్‌పేయిదన్నారు. 1996లో మొదటిసారిగా ప్రధానమంత్రిగా కేవలం 13రోజులు మాత్రమే ఉన్నారని, ఆ తర్వాత 1998లో సంకీర్ణ ప్రభుత్వంలో ఏర్పడిన సంక్షోభంలో ఒక ఓటుతో ప్రభుత్వం పడిపోయిన కూడా ఏ ఎంపీలను అధికార కాంక్షతో కొనుగోలు చేయకుండా మళ్ళి ఎన్నికలకు వెళ్లారని అలాంటి నేతలు చాలా అరుదుగా ఉంటారని, ఆయన చేసిన సంక్షేమ కార్యక్రమాలు నేటికి ప్రజలకు అందుబాటులో ఉన్నాయన్నారు. బిజెపి పార్టీ బలోపేతానికి ఆయన చేసిన కృషి ఎన్నటికి మరవలేనివన్నారు. ఆయన చూపిన బాటలో నేటి యువతరం కొనసాగించాలని కొలకాని రాజు అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఓబిసి ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్, బిజెపి నాయకులు పొనగంటి రవి, ఉడ్డుల మహేందర్, మురికి మహేష్, కాసర్ల రాములు, సంద మహేందర్‌లతో పాటు పలువురు బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# కమలాపూర్ మండల అభివృద్ధికి కృషి చేస్తా

### -- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్



**కమలాపూర్, ప్రభాత వార్త:** కమలాపూర్ మండల అభివృద్ధికి కృషి చేస్తానని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తెలిపారు. కమలాపూర్ మండలం భీంపల్లి గ్రామ ముఖ్య నాయకులు, మండల అధ్యక్షులు ర్యాకం శ్రీనివాస్ ఆధ్వర్యంలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ని భీంపల్లి గ్రామ అభివృద్ధి పనుల కోసం కలవగా భీంపల్లి గ్రామానికి స్వాగతం, ఓపెన్ జిమ్ లను 15 రోజులలో ఇస్తానని చెప్పి హామీ ఇచ్చినట్లు తెలిపారు. కమలాపూర్ మండలం ఎలక్ట్రానిక్ మీడియా విలేకరులకు సంబంధించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల చుట్టూ కాంపౌండ్ వాల్ నిర్మాణం వారికి బోర్ తక్షణమే ఇస్తున్నట్లు తెలిపారు. కమలాపూర్ మండలంలోని వివిధ గ్రామాల అభివృద్ధికి తోడ్పడుతానని ఆయా గ్రామాల అభివృద్ధి కోసం అవసరమైన నిధులను సమకూరుస్తానని కమలాపూర్ మండలానికి అండగా ఉంటానని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు స్పష్టంగా భారతీయ జనతా పార్టీ వైపు ఉన్నారని, అందరూ కలిసికట్టుగా పనిచేసి పార్టీని ముందుకు తీసుకెళ్ళాలని సూచించారు. కమలాపూర్ మండలంలో అత్యధిక స్థానాల్లో సర్పంచులు, ఎంపిటిసిలను, ఎంపిపి, జడ్పిటిసి కైవసం చేసుకోవాలని దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి భూపతి ప్రవీణ్, భీంపల్లి గ్రామ బూత్ అధ్యక్షులు వాసాల నత్యం, సులుగూరి శ్రీనివాస్, సీనియర్ నాయకులు ఎలుగం రాజు, ఎన్గోజు శ్రీనివాస్, సముద్రాల మొగిళి, ఆకినపల్లి రవీందర్, బండ సుధాకర్, బండ కొమురయ్య, చింతల రంజీత్, తోట సాగర్, తోట రాంప్రసాద్ లు పాల్గొన్నారు.

## హుజూరాబాద్ వార్త

# సాయి మానసిక దివ్యాంగుల పాఠశాలలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

**జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:**



జమ్మికుంట పట్టణంలోని మారుతి నగర్ లో గల సాయి మానసిక దివ్యాంగుల ప్రత్యేక పాఠశాలలో శనివారం శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. మానసిక దివ్యాంగ విద్యార్థులు శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణతో విద్యార్థులను చూపరులను అలరించారు. పిల్లలను శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణతో అలంకరించినందుకు గాను మా పాఠశాల వ్యవస్థాపక డైరెక్టర్ బుచ్చి రాములు టీచర్లను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వ్యవస్థాపకులు సూత్రపు బుచ్చి రాములు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు





**కమలాపూర్, ప్రభాత వార్త:** కమలాపూర్ మండలంలోని వివిధ గ్రామాలలో కృష్ణాష్టమి వేడుకలను కన్నుల పండుగగా ఘనంగా జరుపుకున్నారు. గూడూరు గ్రామంలోని శ్రీ గణపతి వరపతి సంఘం ఆధ్వర్యంలో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు శ్రీకృష్ణుడు, రాధా వేషధారణ ధరించి ఆటపాటలాడారు. అనంతరం ఉట్టి కొట్టి సంబరాలు జరుపుకున్నారు. కృష్ణాష్టమి సందర్భంగా వివిధ దేవాలయాల్లో ప్రత్యేక పూజులు నిర్వహించారు. శ్రీ గణపతి వరపతి సంఘం సభ్యులు మాట్లాడుతూ మన భారతదేశ సంస్కృతి, సాంప్రదాయాలు చాలా గొప్పవని, అటువంటి సాంప్రదాయ పండుగలో కృష్ణాష్టమి ఒకటని వారు అన్నారు. మన దేశ సంస్కృతి, సాంప్రదాయాలను పిల్లలకు తెలియ జేయడానికే ఇటువంటి కార్యక్రమాలు అని తెలిపారు. ఈ సందర్భంగా కృష్ణాష్టమి వేషధారణ ధరించిన పిల్లల కార్యక్రమాలు వీక్షకులను రంజింపజేశాయి. ఈ కార్యక్రమంలో సభ్యులు రాజు, రంజిత్, అఖిల్, మురళి, రాజు, రమేష్, వేణు, పిల్లలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# నిధులు మంజూరుకు కృషి చేసిన ప్రణవ్ బాబుకు కృతజ్ఞతలు

**వీణవంక, ప్రభాత వార్త:** వీణవంక మండలం మామిడాలపల్లి గ్రామంలో (సిడిపి) 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి సైడ్ కాలువ నిర్మాణం కోసం ప్రొసీడింగ్స్ రావడం జరిగింది. అట్టి పని చేసిన అదే గ్రామానికి చెందిన కల్లెపు సదాశివా రెడ్డి సకాలంలో పూర్తి చేసి బిల్లు కోసం వివిధ పార్టీల నాయకుల వద్దకు వెళ్లిన స్పందించలేదు. ఇటీవల కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ప్రణవ్ వద్దకు అదే గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు కంకణాల జగదీశ్వర్ రెడ్డి ద్వారా కలిసి, బిల్లు విషయాన్ని వివరించగా సానుకూలంగా స్పందించి పార్టీల కతీతంగా 13వ తేదిన రూ. 4,82,881 నిధులు రాష్ట్ర ప్రభుత్వం మంజూరి చేయించిన ప్రణవ్ బాబు ను శనివారం కలిసి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎక్కెటి రఘుపాల్ రెడ్డి, జగదీశ్వర్ రెడ్డి, బావు రాకేష్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# లోతట్టు ప్రాంతాలను సందర్శించిన రామగుండం ఎమ్మెల్యే

గోదావరిఖని, ప్రభాతవార్త:

గోదావరిఖని పట్టణంలోని సప్తగిరి కాలనీతోపాటు పలు లోతట్టు ప్రాంతాలను రామగుండం ఎమ్మెల్యే శనివారం పరిశీలించారు. భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ఎమ్మెల్యే ముంపు ప్రాంతాలను సందర్శించి అక్కడ పరిస్థితులను పర్యవేక్షించారు. అక్కడి ప్రజలను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రధాన డ్రైనేజీని ఆయన పరిశీలించారు. ఎప్పటికప్పుడు వరద నీరు మురికి కాలువల నుంచి వెళ్తుండడంతో లోతట్టు ప్రాంతాలకు ఎలాంటి ప్రమాదం లేదని తెలిపారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలను మభ్యపెట్టి వాన కాలంలో ఇక్కడి ప్రజలను చాలా ఇబ్బందులకు గురి చేసిందని అన్నారు. వర్షాకాలం వచ్చిందంటే ఏకంగా పడవలు వేసుకొని ప్రజలు, వారి ఆస్తులను కాపాడే పరిస్థితి ఉండేదని అన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వంలో భవిష్యత్తు అవసరాల దృష్ట్యా ఈ ప్రాంతంలో అభివృద్ధి చేస్తున్నామని పేర్కొన్నారు. ఇదే క్రమంలో ప్రధాన నాలాలను నిర్మించడం వల్ల వాటిని ఆనుకొని ఉన్న ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు



లేకుండా ఉన్నాయని అన్నారు. ప్రమాదం వచ్చినప్పుడు వారిని కాపాడడమే కాకుండా... అలాంటి పరిస్థితులు రాకుండా ప్రజలకు ముందస్తు చర్యలను చేపట్టడమే లక్ష్యంగా పని చేస్తున్నామని తెలిపారు. వర్షాకాలం ముగిసే వరకు ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు లేకుండా అధికారులు, కాంగ్రెస్ నాయకులు ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. అదేవిధంగా కార్పొరేషన్‌లో ప్రత్యేక హెల్ప్ డెస్కును ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

# సంక్షేమమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

గోదావరిఖని, ప్రభాతవార్త:



సంక్షేమమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్ ఠాకూర్ అన్నారు. అంతర్గాం పెద్దం పేట గ్రామం లో పలు అభివృద్ధి పనులను ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం కల్యాణ లక్ష్మి, షాదిముబారక్ చెక్కులు, రేషన్ కార్డులను పంపిణీ చేశారు. అదేవిధంగా మండలంలోని కుందనపల్లి గ్రామ పంచాయతీ ఆవరణలో 5గురు కల్యాణలక్ష్మి లబ్ధిదారులకు, ఇద్దరు షాదిముబారక్ లబ్ధిదారులకు, 25 మంది లబ్ధిదారులకు తెల్లరేషన్ కార్డులను ఎమ్మెల్యే అందజేశారు. రామగుండం నియోజక వర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మనాలీ ఠాకూర్, కాంగ్రెస్ ఓబీసీ సెల్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు పెండ్యాల మహేష్, అంతర్గాం తహశీల్దార్ రవీందర్, పంచాయతీరాజ్ డిఇ నాయుడు, మాజీ ఎంపిపి ఉరుమెట్ల రాజలింగం, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గద్దం తిరుపతి, ఎంపిడిఓ వేణుమాధవ్, పంచాయతీరాజ్ ఏఈ రాజకుమార్, ఎలక్ట్రికల్ ఏఈ శంకర్, నాయకులు హనుమాన్ రెడ్డి, సింగం కిరణ్, గాదె సుధాకర్, మాజీ ఎంపీటీసీ రమేష్, గ్రామ శాఖ అధ్యక్షులు మెరుగు కుమార్ గౌడ్, కిసాన్ సెల్ గ్రామ శాఖ అధ్యక్షులు పల్లె రవీందర్, యూత్ కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు ఊరేటి మహేష్, తమ్మనవేని మధు, వేల్పుల కుమార్, గౌడ సంఘం ఉపాధ్యక్షులు క్రైవెరి సురేష్ గౌడ్, మెరుగు వెంకటేష్, పైడిపల్లి ప్రసాద్, పెద్దల రమేష్, బోయపోతు సాగర్, బోయపోతు సతీష్, మెరుగు విక్రమ్, నామాల వంశీ, కోడిపుంజుల సుభాష్, కోడిపుంజుల పవన్, ఊరేటి సురేష్, ఊరేటి సాయి తదితరులున్నారు.

## ఘనంగా మాజీ ఎమ్మెల్యే గుజ్జుల జన్మదిన వేడుకలు

పెద్దపల్లి, ప్రభాతవార్త:



పెద్దపల్లి జిల్లా కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణారెడ్డి నివాసంలో శనివారం బిజెపి సీనియర్ నాయకుల ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామా కృష్ణారెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జంగా చక్రధర్ రెడ్డి మాట్లాడుతూ ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని కోరుకుంటూ ఆ దేవుడు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని కోరారు. అదేవిధంగా రామకృష్ణారెడ్డి మరెన్నో ఉన్నత పదవులు నిర్వహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి కందుల సంధ్యారాణి, సీనియర్ నాయకులు కన్నం అంజయ్య, పల్లె సదానందం, అక్కెపల్లి క్రాంతి కుమార్, వెల్లంపల్లి శ్రీనివాసరావు, నర్సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## 4వ రోజు అధికారుల నిరసన

గోదావరిఖని, ప్రభాతవార్త:



సింగరేణి ఆర్జీ 1 జిడికె ఓసిపి 5లో అధికారులు 4వ రోజు శనివారం నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. సింగరేణి యాజమాన్యం పిఆర్ రీపి, ఇతర సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఎంఓఎఐ బిఇసి వైస్ ప్రెసిడెంట్ పొనగోటి శ్రీనివాస్, సిఎంఓఎఐ ఏరియా వైస్ ప్రెసిడెంట్ పెరుమాళ్ల శ్రీనివాస్, ఎజిఎం ఐఈడి ఆంజనేయులు, ప్రాజెక్ట్ ఆఫీసర్ డి.రమేష్, అధికారులు పైడిశ్వర్, డి.రమేష్ బాబు, అనిల్ గబాలే, పర్సనల్ మేనేజర్ ఎం.రవీందర్ రెడ్డి, రాజన్న తదితరులున్నారు.

## డ్రగ్స్ రహిత సమాజం కోసం భాగస్వాములం అవుదాం -ఎస్సై రమేష్

ఓదెల,ప్రభాతవార్త:



నాషా ముక్త్ భారత్ అభియాన్ 2025 లో భాగంగా మాదకద్రవ్యాల దుర్వినియోగానికి వ్యతిరేకంగా ఓదెల మండలంలోని పోత్కపల్లి లో సామూహిక ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని ఎస్సై దీకొండ రమేష్ సిబ్బంది తో కలిసి మాదకద్రవ్యాల దుర్వినియోగానికి వ్యతిరేకంగా సామూహిక ప్రతిజ్ఞ చేశారు ఈ సందర్భంగా ఎస్సై రమేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గంజాయి నిర్మూలన, డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా తీసుకుంటున్న చర్యలలో భాగంగా మాదకద్రవ్య దుర్వినియోగం యొక్క దుష్ప్రభావాల గురించి విస్తృత అవగాహన కల్పించే లక్ష్యంతో దేశవ్యాప్తంగా నాషా ముక్త్ భారత్ అభియాన్ (ఎన్ఎంబిఏ)ను అమలు చేస్తోందని అన్నారు 5వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని మాదకద్రవ్య దుర్వినియోగానికి వ్యతిరేకంగా సిబ్బంది, విద్యార్థులు, యువత, మహిళలు, ఉద్యోగులు ,ప్రజల నుండి విస్తృత భాగస్వామ్యాన్ని చేయాలనే సామూహిక ప్రతిజ్ఞను చేయడం జరిగిందని అన్నారు అదేవిధంగా పోత్కపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి అక్రమ రవాణా సరఫరా సాగుచేసిన చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని కేసులు నమోదు చేసి, షీట్స్ ఓపెన్ చేసి పీడియాక్ట్ అమలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమం ద్వారా మాదకద్రవ్య దుర్వినియోగం లేని సమాజాన్ని నిర్మించడానికి మన ఐక్య నిబద్ధతకు శక్తివంతమైన చిహ్నంగా ఉపయోగపడుతుంది అన్నారు.

పెద్దపల్లి వార్త

## సింగరేణి ఆర్జీ 2 జిఎం కార్యాలయంలో మల్టీడిపార్ట్‌మెంటల్ సమావేశం

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:



సింగరేణి ఆర్జీ 2 జిఎం కార్యాలయంలో శనివారం మల్టీడిపార్ట్‌మెంటల్ సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా జిఎం బి.వెంకటయ్య హాజరయ్యారు. మల్టీ డిపార్మెంట్ టీం సభ్యులు కంపెనీ యొక్క స్థితి గతులను గురించి, ప్రస్తుత సంవత్సర ఉత్పత్తి లక్ష్యాలు, ఉత్పాదకత, పరికరాల వినియోగం, ఖర్చు, ఏరియాలో, కంపెనీలో ఉత్పత్తి స్థితి మొదలైన అంశాలపై వివరించి, ఉద్యోగుల నుంచి అభిప్రాయాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మల్టీ డిపార్మెంట్ టీం సభ్యులు ఏరియా రక్షణ అధికారి ఎస్.సంతోష్ కుమార్, ఏరియా ఇంజినీర్ సుజన్ మెహ్రా, డిజిఎం (పర్సనల్), అధికార ప్రతినిధి పి.అరవింద్ రావ్, డిజిఎం (ఐఈ) మురళీకృష్ణ, డీజీఎం ఫైనాన్స్ వెంకట రామచంద్ర ఉన్నారు. ఎస్ఓ టు జీఎం ఎం.రాముడు, గుర్తింపు సంఘం బ్రాంచ్ సెక్రెటరీ జిగురు రవీందర్, ఏరియా సర్వే అధికారి ఉజ్వల్ బందోపాధ్యాయ, ఏరియా సెక్యూరిటీ అధికారి షరీఫ్ మహమ్మద్, ఎస్ఇ పర్చేజ్ పండరినాద్, ఫైనాన్స్ మేనేజర్ తిరుపతి రెడ్డి, డిప్యూటీ మేనేజర్ క్వాలిటీ సుభాష్, జీఎం ఆఫీసు పిట్ సెక్రెటరీ మహేందర్, జీఎం ఆఫీసులో పని చేస్తున్న ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

సుల్తానాబాద్, ప్రభాతవార్త:



పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు గుజ్జుల రామకృష్ణారెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని పట్టణంలోని బిజెపి కార్యాలయంలో బిజెపి సీనియర్ నాయకుడు, సామాజికవేత్త, కాంట్రాక్టర్ మిట్టపల్లి ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో గుజ్జుల సమక్షంలో ఆయన చేతుల మీదుగా కేక్ కట్ చేయించి గజ మాలతో ఘనంగా సన్మానించారు. రాబోవు రోజుల్లో భారతీయ జనతా పార్టీని పెద్దపెల్లి జిల్లాలో అధికారంలోకి తీసుకురావాలని ఈ సందర్భంగా గుజ్జుల బిజెపి నాయకులకు, కార్యకర్తలకు సూచించారు.

## ప్రశంసా పత్రం అందుకున్న ఏఎస్సై కొమురయ్య

సుల్తానాబాద్, ప్రభాతవార్త:



విధి నిర్వహణలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి, నిబద్ధత నిజాయితీతో సేవలు అందిస్తున్న సుల్తానాబాద్ పోలీస్ స్టేషన్‌లో ఏఎస్సైగా విధులు నిర్వహిస్తున్న కొమురయ్య సేవలను గుర్తించి ప్రభుత్వం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా పెద్దపల్లి కలెక్టరేట్ లో జరిగిన 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా ఏ ఎస్సై కొమురయ్య మాట్లాడుతూ ప్రశంసా పత్రం అందుకోవటంతో నా పై బాధ్యత మరింత పెరిగిందని అన్నారు. తన సేవలను గుర్తించి తనకు ప్రశంసా పత్రాన్ని అందించినందుకు జిల్లా పోలీస్ అధికారులకు, సుల్తానాబాద్ సిఐ సుబ్బారెడ్డి, ఎస్సై శ్రావణ్ కుమార్‌లకు ఏ ఎస్సై కొమురయ్య కృతజ్ఞతలు తెలిపారు.

# మండలంలో భారీ వర్షం..





**లోతట్టు ప్రాంతాలు జలమయం**
**మత్తడి పోస్తున్న లక్నవరం చెరువు**
**ప్రజలను అప్రమత్తం చేసిన అధికారులు.**

**గోవిందరావుపేట ప్రభాతవార్త** మండలంలో శనివారం 12 గంటల నుంచి తెల్లవారి ఐదు గంటల సమయం నుంచి ఎడతెరపిలేకుండా కురుస్తున్న వర్షంతో ప్రాంతాలు జలమయ మయ్యాయి. పసర 163 వ జాతీయ రహదారి పై భారీగా వరద నీరు రహదారిపై నిలిచి పోయింది. జాతీయ రహదారి కాంట్రాక్టర్ నిరక్ష్య పనుల వలన ఇండ్లలోకి తెల్లవారి సమయమున వరద నీరు చేరింది. అలాగే అభిదేయ కాలనీ అభ్యుదయ కాలనీ సమీపంలో మోరీలు చిన్నవి వేయడంతో, వరద నీరు సెంట్రల్ లైటింగ్ కోసం ఏర్పాటు చేసిన భారీగా జాతీయ రహదారిపై ఇరువైపులా రోడ్డుమీద భారీగా నిలిచిపోయింది. జాతీయ రహదారిపై వచ్చిపోయే వాహనాలు గంటల తరబడి నిలిచిపోయాయి. మండలంలో వాగులు వంకలు నిండుకుండలాగా నిండి పొంగి పొర్లినాయి. శనివారం రాత్రి నుండి కురుస్తున్న వర్షానికి మండలంలోని ఉన్న గుండ్ల వాగు,దయ్యాల వాగు చిన్న చిన్న కుంటలు నిండు కుండలాగా మారి అలుగు పోయడం మొదలుపెట్టినాయి. మండలంలో ఉన్న ఏకైక పెద్ద చెరువు అయినటువంటి లక్నవరం సరస్సు శనివారం ఉదయం (32 )ఫీట్ల (6 )ఇంచుల నీరు చెరువులోకి వచ్చింది. సాయంత్రం సమయానికి లక్నవరం చెరువు 33 ఫీట్ల ఆరించులతో సామర్థం కలిగి ఉన్నది. చెరువులోకి భారీగా వరద రావడంతో లక్నవరం చెరువు సాయంత్రం ఐదు గంటల సమయానికి అలుగు పోస్తుందని ఐబీఐ అధికారులు తెలిపారు. లక్నవరం చెరువు అలుగు వస్తుందని, ప్రజలు ఎవరు అలుగువైపు గాని దయ్యాలవాగు వైపు గాని ఎవరు వెళ్ళకూడదు అని ప్రజలను అధికారులు అప్రమత్తం చేస్తున్నారు.పసర నుండి నార్లాపూర్ మీదుగా మేడారం వెళ్లే రహదారి మీద ప్రాజెక్టర్ నగర్ గ్రామం వద్ద వరద ఉద్రిక్తత ఎక్కువగా ఉండడం వలన పోలీస్ శాఖ వారు ముందస్తుగా రహదారి మీద రాకపోకలు లేకుండా ప్రజలను,మేడారానికి వెళ్లే భక్తులను ఆ రహదారి మీ వెళ్లకుండా భారీకేడ్లు పెట్టీ ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ఎస్సై అచ్చ కమలాకర్ వారి సారిద్యంలో ప్రజలను అప్రమత్తం చేసినారు. గోవిందరావుపేట ఎంపీడీవో మమత మరియు ఎమ్మార్వో సృజన్ కుమార్ మండలంలోని గ్రావాలు ముంపు ప్రదేశాలను సందర్శించుకుంట ముంపు గ్రామాలలో నివసిస్తున్న ప్రజలను ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ముందస్తుగా వారిని అప్రమత్తం చేసినారు. పసర గ్రామంలో ముంపు ప్రదేశాలను సందర్శిస్తూ గ్రామ కార్యదర్శి రఘు వారి సిబ్బంది ఆధ్వర్యంలో నీరు ఆగిన ప్రదేశాలను సందర్శిస్తూ నీరు వెళ్లడానికి కాల్వలను జెసిబి తో తీపిస్తూ నీరు ఉన్న ప్రదేశాలలో నీటిని లేకుండా కార్యదర్శి రఘు తగు జాగ్రత్తలు తీసుకున్నారు.మండలంలో ముంచేత్తిన వరదల వల్ల పంట పొలాలు కొంతమేర దెబ్బతినే అవకాశం ఉందని అది ఎంతవరకు అనేది అధికారులు అంచనా వేస్తేనే తెలుస్తుందని రైతులు అంటున్నారు. శుక్రవారం రాత్రి కురిసిన వర్షం శనివారం కూడా అలాగే ఉంటే లోతట్టు గ్రామాల్లో ఉన్న ప్రజలు అప్రమత్తమై అధికారులు సూచించిన ప్రదేశాలకు వెళ్లి ఉండాలని వరద ముంపును ఎప్పటికప్పుడు అంచనా వేసుకుంటా ఉండాలని అధికారులు మండల ప్రజలకు సూచించారు.

# పసర సెయింట్ మేరీస్ స్కూల్లో శ్రీ కృష్ణాష్టమి వేడుకలు



**సెయింట్ మేరిస్ కరస్పాండెంట్ స్టీఫెన్ రెడ్డి**

**గోవిందరావుపేట ప్రభాతవార్త** పసర సెయింట్ మేరీస్ స్కూల్లో శనివారం కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. చిన్నారులు కృష్ణుడు రాధా గోపికలు తదితర వేషధారణ లలో అలంకరించారు. ఉటి కొట్టే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.పసర గ్రామంలోని సెయింట్ మేరీస్ స్కూల్లో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు కరస్పాండెంట్ స్టీఫెన్ రెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులతో ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు వేసిన బాలకృష్ణుడు, గోపికలు, రాధా, రుక్మిణి, సత్యభామ, యశోద వంటి సంస్కృతిక కార్య క్రమాలలో భాగంగా విద్యార్థులు వేసిన వేషధారణలు అలరించాయి. ప్రధానోపాధ్యాయులు స్టీఫెన్ రెడ్డి మాట్లాడుతూ, చిలిపి కృష్ణుడికి గోపికలతో ఉన్న అనుబంధం, శ్రీకృష్ణుడి జన్మ రహస్యం గురించి వివరించారు. అలాగే స్కూల్ ఆవరణంలో శ్రీ కృష్ణాష్టమి వేడుకలు ప్రతి ఏటా జరిపిస్తామని, విద్యార్థులతో ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని జరిపించి అనంతరం అందులో గెలిచిన వారికి బహుమతి ప్రధానం కూడా చేస్తామని ఈ కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థులు, ఎంతో ఉత్సాహంగా పాల్గొంటారు అని అన్నారు.సాంస్కృతిక కార్యక్రమాలలో,నాట్య ప్రదర్శనలలో, క్రీడలు, వినోదాలలో విద్యార్థిని విద్యార్థులు ఎంతో ఉత్సాహంగాపాల్గొన్నారు అని అలా పాల్గొన్న వారికి మొదటి, ద్వితీయ,తృతీయ బహుమతులు కూడా అందజేశామని ప్రతిఏటా స్కూల్ యందు జరిగే క్రీడలు,సాంస్కృతి కార్యక్రమాలలోబాల,బాలికలు చురుకుగా ప్రదర్శనలు ఇస్తుంటారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,ఉపాధ్యాయురాలు, విద్యార్థిని, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ములుగు జిల్లాను పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తాం

**ములుగు అంటేనే ఒక స్వచ్ఛమైన గాలి స్వచ్ఛమైన ప్రదేశం**


**జంగాలపల్లి రామప్ప జంక్షన్ వద్ద 69 లక్షల నిధులతో అభివృద్ధి సుందరీకరణ పనులను ప్రారంభించిన రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క**



**ములుగు, ఆగస్టు 16, ప్రభాతవార్త :** ములుగు మండలం జంగాలపల్లి రామప్ప జంక్షన్ వద్ద 69 లక్షల నిధులతో అభివృద్ధి పనులు, సుందరీకరణ పనులను రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క ప్రారంభించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ రానున్న మేడారం మహాజాతరకు రూ.135 కోట్ల తో రోడ్డు నిర్మాణ పనులు జరుగుతున్నాయని పర్యాటక అభివృద్ధి లో భాగంగా 6 కోట్లతో పలు జంక్షన్ లో సింబల్స్ ఏర్పాటు చేయడం జరుగుతుందని 5 కోట్ల రూపాయలతో మేడారం జంపన్న వాగు పై సుందరీకరణ పనులు పూర్తి చేయడం జరుగుతుంది అని ఇలా పర్యాటకులను ఆకట్టుకునేలా అన్ని విధాలుగా అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందని మంత్రి అన్నారు. జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ ,గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి లతో పాటు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా బ్లాక్ మండల గ్రామ నాయకులు మరియు పంచాయతీ రాజ్ ఈ ఈ అజయ్ కుమార్, ప్రజా ప్రతినిధులు, మండల అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి ఎంపి ఈటల పరామర్శ

<u>వీణవంక, ప్రభాత వార్త:</u>



వీణవంక మండలం వల్భాపూర్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ మారముల్ల కొమురయ్య తండ్రి చంద్రయ్య ఇటీవల గుండెపోటుతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న మల్కాజ్ గిరి ఎంపి, మాజీ మంత్రి ఈటల రాజేందర్ మృతుడి ఇంటికి శనివారం వెళ్లి పరామర్శించి వారి మృతికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం మృతి చెందిన చంద్రయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఎంపి వెంట నాయకులు మాడ గౌతం రెడ్డి, ఎనగంటి శ్రీనివాస్, పెద్ది మల్లారెడ్డి, దొమ్మేటి రాయ మల్లు, బుర్ర కుమార్, విజేందర్, మతిన్, అఖిల్, కొలిపాక కొమురయ్య, జున్నుతుల లింగారెడ్డి, జున్నుతుల రాజిరెడ్డితో పాటు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, కుటుంబ సభ్యులు తదితరులు వున్నారు.

# చొప్పదండి వార్త



## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

<u>మల్యాల, ప్రభాత వార్త</u>

మల్యాల మండలం ముత్యం పేట గ్రామానికి చెందిన సంత లక్ష్మి అనే మహిళ ప్రమాదవశాత్తు కాలుజారి వ్యవసాయ బావి లో పడి మృతి చెందగా,విషయం తెలుసుకున్న చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం శనివారం మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు,ఆయన వెంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దొంగ ఆనంద రెడ్డి,మాజీ ఎంపిపి ఆదిరెడ్డి,నాయకులు బతిని శ్రీనివాస్ గౌడ్,సంత ప్రకాష్ రెడ్డి, మ్యాక లక్షమన్,పాల్గొన్నారు

## సెయింట్ మదర్ తెరిసా లో శ్రీ కృష్ణాష్టమి వేడుకలు



చొప్పదండి ప్రభాతవార్త, మండల పరిధిలోని భూపాలపట్నం గ్రామం లో ని సెయింట్ మదర్ తెరిసా ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శ్రీ కృష్ణాష్టమి వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు ఈ సందర్భంగా చిన్నారి విద్యార్థులు శ్రీకృష్ణుని వేషాధారణలో ఆకట్టుకున్నారు ఉట్టిని కొట్టి సంస్కృతిని చాటి చెప్పారు ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ ఫాదర్ నాగోతు వినోద్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులకు సంస్కృతి సాంప్రదాయాలను నేర్పించాలని సంకల్పంతో తమ పాఠశాలలో అన్ని సంస్కృతులను సాంప్రదాయాలను విద్యార్థులకు నేర్పిస్తున్నామని అన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందము విద్యార్థులు పాల్గొన్నారు

## నిధులు మంజూరుకు కృషి చేసిన ప్రణవ్ బాబుకు కృతజ్ఞతలు

<u>వీణవంక, ప్రభాత వార్త:</u>



వీణవంక మండలం మామిడాలపల్లి గ్రామంలో (సిడిపి) 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి సైడ్ కాలువ నిర్మాణం కోసం ప్రొసీడింగ్స్ రావడం జరిగింది. అట్టి పని చేసిన అదే గ్రామానికి చెందిన కల్లెపు సదాశివా రెడ్డి సకాలంలో పూర్తి చేసి బిల్లు కోసం వివిధ పార్టీల నాయకుల వద్దకు వెళ్లిన స్పందించలేదు. ఇటీవల కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ప్రణవ్ వద్దకు అదే గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు కంకణాల జగదీశ్వర్ రెడ్డి ద్వారా కలిసి, బిల్లు విషయాన్ని వివరించగా సానుకూలంగా స్పందించి పార్టీల కతీతంగా 13వ తేదిన రూ. 4,82,881 నిధులు రాష్ట్ర ప్రభుత్వం మంజూరి చేయించిన ప్రణవ్ బాబు ను శనివారం కలిసి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎక్కేటి రఘుపాల్ రెడ్డి, జగదీశ్వర్ రెడ్డి, బావు రాకేష్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు వ్యాపార అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి

## ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

వేములవాడ రూరల్-ప్రభాతవార్త:



వేములవాడ రూరల్ మండలం బొల్లారం గ్రామంలో ఇందిర మహిళ శక్తి కింద ఎరువులు, ఫర్టిలైజర్ దుకాణాల ఏర్పాటు హాజరైన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా..ఇందిరా మహిళా శక్తి కింద ఎరువులు, ఫర్టిలైజర్ దుకాణాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని, ఆర్థికంగా రాణించాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఇందిరా మహిళా శక్తి కింద వేములవాడ రూరల్ మండలం బొల్లారంలో శ్రీ శివరామ గ్రామ సమైక్య మహిళా సంఘం ద్వారా ఏర్పాటు చేసిన ఎరువులు, విత్తనాలు దుకాణాలను ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝాతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం మేరకు ఇందిరా మహిళ శక్తి కింద జిల్లాలోని మహిళా సంఘాలకు ఇప్పటికే క్యాంటీన్స్, డైరీ యూనిట్, కోడి పిల్లల పెంపకం, ఆర్టీసీ బస్సులు, పెట్రోల్ బంక్, ఇతర స్వయం ఉపాధి యూనిట్లను అందజేస్తున్నామని తెలిపారు. త్వరలో ఇందిరా మహిళా శక్తి జిల్లాలోని మహిళా సంఘాల సభ్యులకు రైస్ మిల్లులు, సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు. జిల్లాలో మొత్తం 23 దుకాణాలు మహిళా సంఘాల ఆధ్వర్యలో ఏర్పాటు చేయనున్నామని, ఇందులో భాగంగా ఇప్పటికే పలు దుకాణాలు ప్రారంభించామని వివరించారు. మహిళలు ప్రణాళిక ప్రకారం నిర్వహించి రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు అందుబాటులో ఉంచాలని సూచించారు.రైతులు ఎరువులు విత్తనాలు, పురుగు మందులు కొనుగోలు చేసి మహిళలకు ఆర్థికంగా మద్దతు పలకాలని కోరారు. రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో డీఆర్డీఓ శేషాద్రి, మండల వ్యవసాయ అధికారులు తదితరులు పాల్గొన్నారు..

# నాణ్యతలేని కల్వర్ట్ పనులు

### -నాణ్యతతో చేపట్టాలని గ్రామస్తులు ఆగ్రహం

ప్రభాతవార్త కొనరావుపేట:



కోనరావుపేట మండల కేంద్రానికి వెళ్లే ప్రధాన రహదారిలో కల్వర్టు నిర్మాణం పనులను నాణ్యతతో చేపట్టడం లేదని శనివారంమండల కేంద్రం వాసులు అడ్డుకున్నారు. కల్వర్టు పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించడం లేదని పైపులు వేసిన తర్వాత కంకర సిమెంట్ తో వేయాల్సి ఉండగా రౌతులు మట్టితో నింపుతున్నారని ఆరోపించారు. సంబంధిత అధికారులు సందర్శించి నాణ్యతతో పనులు చేపట్టేలని కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకొని నాణ్యత పరిమాణాలతో కల్వాట్ నిర్మాణం చేపట్టాలని లేనిపక్షంలో నిర్మాణం జరిగిన కొన్ని రోజులకే కల్వర్టు పాడవుతుందని దీంతో ప్రమాదాలు జరుగు తాయని ఇకనైనా అధికారులు కాంట్రాక్టర్ తో కల్వట్ నిర్మాణం పనులు నాణ్యతతో చేపట్టాలని గ్రామస్తులు కోరారు.

## రాజన్నను దర్శించుకున్న బిజెపి జిల్లా అధ్యక్షుడు

వేములవాడ, ప్రభాతవార్త.



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానాన్ని బిజెపి జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి శనివారం దర్శించుకున్నారు. బిజెపి జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి తన వివాహ వార్షికోత్సవం సందర్భంగా కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ స్థానాచార్యులు వారికి ఆశీర్వచనం అందించారు. వారి వెంట బిజెపి రాష్ట్ర నాయకులు ప్రతాప రామకృష్ణ, పట్టణ అధ్యక్షుడు రాపల్లి శ్రీధర్, రేగుల శ్రీకాంత్, నరేష్ తదితరులున్నారు.

## బాధితునికి సీఎంఆర్ఎఫ్ చెక్ అందజేసిన ఎమ్మెల్యే

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల పట్టణ భవాని నగర్ కు చెందిన దాస శ్రీనివాస్ కు సీఎం సహాయనిధి ద్వారా మంజూరైన 60000 వేల రూపాయల విలువగల చెక్కును జగిత్యాల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో లబ్దిదారుకు అందజేసిన శాసన సభ్యులు డా సంజయ్ కుమార్ ఈ కార్యక్రమంలో నాయకులు అడువల లక్ష్మణ్ నక్కల రవీందర్ రెడ్డి క్యాదసు నవీన్ శ్రీరామ్ భిక్షపతి యువుసం గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# రాజన్న చెంత భక్తుల రద్దీ

వేములవాడ, ప్రభాతవార్త.

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి చెంత భక్తుల రద్దీ నెలకొంది. శ్రావణ మాసం వరుస సెలవు రోజులు కావడంతో భారీ సంఖ్యలో భక్తులు తరలి వచ్చారు.వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో ఆలయ ప్రాంగణాలన్ని కిక్కిరిసిపోయాయి. భక్తుల రద్దీతో క్యూలైన్లన్ని నిండిపోయాయి. స్వామివారి దర్శనానికి 3గంటల సమయం పట్టింది. భక్తులు క్యూలైన్ల ద్వారా స్వామివారిని దర్శించుకొని కోడె మొక్కులు చెల్లించుకున్నారు. నిత్య కల్యాణాలు, సత్యనారాయణ వ్రతాల్లో పాల్గొన్నారు. 35వేల మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారని ఆలయ అధికారులు తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.

# ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

వేములవాడ, ప్రభాతవార్త.



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయంలో శనివారం వైభవంగా కృష్ణాష్టమి వేడుకలు నిర్వహించారు. వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో అర్చకులు ప్రత్యేక పూజలు గావించారు. రాజరాజేశ్వర స్వామి అనుబంధమైన వైష్ణవ ఆలయాల్లో పంచోపనిషత్తుల ద్వారా అభిషేకాలు, పరివార దేవతార్చనలు చేశారు. శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో ప్రదోష పూజ నిర్వహించారు. సాయంత్రం స్వామివారి కల్యాణ మండపంలో డోలోత్సవం జరిపారు. కృష్ణాష్టమి సందర్భంగా వేములవాడ రాజన్న ఆలయానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు. భక్తుల రద్దీతో క్యూలైన్లన్నీ నిండిపోయాయి. భక్తులకు ఇబ్బందులు లేకుండా ఆలయ అధికారులు దర్శనాలు కల్పించారు.

## దేవంపల్లిలో యువకుడు ఆత్మహత్యాయత్నం

### -పురుగుల మందు తాగే ముందు సెల్ఫ్ వీడియో

మానకొండూర్, ప్రభాతవార్త:

మండలంలోని దేవంపల్లి గ్రామంలో ఓ యువకుడు శనివారం పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నం చేసినట్లు గ్రామస్తుల ద్వారా తెలిసింది.దేవంపల్లి గ్రామానికి చెందిన (35)ఏళ్ల యువకుడు కుటుంబ కలహాలతో ఆత్మహత్యాయత్నం చేసినట్లు తెలిపారు.చెంజర్లభాదర్ గూడెం గ్రామాల శివారులో పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నం చేయడంతో స్థానికులు అంబులెన్సులో చికిత్స నిమిత్తం కరీంనగర్ ఆసుపత్రికి తరలించారు.పురుగుల మందు తాగే ముందు యువకుడు సెల్ఫీ వీడియో తీసి తన మిత్రులకు వాట్సాప్ లో పోస్టు చేసినట్లు తెలిపారు.గ్రామానికి చెందిన మరో యువకుడికి తన వ్యవసాయ పొలం దున్నేందుకు ఇవ్వడం జరిగిందని, పొలం తీసుకున్న వ్యక్తి కుటుంబంపై కన్నేసి మోసం చేశాడని,అందుకే జీవితంపై విరక్తి చెంది ఆత్మహత్య చేసుకుంటున్నట్లు తను పోస్టు చేసిన వీడియోలో మనోవేదనతో చెప్పినట్లు తెలియజేశారు. నేను చనిపోయిన తర్వాత అయిన నా కుటుంబానికి న్యాయం చేయాలంటూ మనోవేదనకు గురై ఆత్మహత్యాయత్నం చేసిన యువకుడు ప్రస్తుతం ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో కోలుకుంటున్నాడు.యువకుని ఆత్మహత్యాయత్నానికి గల పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

వేములవాడ వార్త

# నత్త నడకన కల్వర్టు పనులు

### -ఇబ్బందుల్లో ప్రయాణికులు

ప్రభాతవార్త కోనరావుపేట:



నత్త నడిపిన కల్వర్టు పనులు ప్రయాణికులు ఇబ్బంది పడుతుంటే అధికారులు పట్టించుకోవడంలేదని బీఆర్ ఎస్ మండల యూత్ అధ్యక్షులు చిట్నేని శివతేజ రావు అన్నారు. శనివారం మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న కల్వట్ పనులను సందర్శించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 20 రోజుల క్రితంకల్వర్టు నిర్మిస్తున్నారు ఆ నిర్మాణం కాంట్రాక్టర్ నత్తనడకన పనులు చేపట్టడమే కాకుండా నాణ్యత లేకుండా పనులు చేపడుతున్నాడు ప్రధాన రోడ్డు కనుక భారీ వాహనాలు కూడా వస్తాయి ఈ నాణ్యత లోపించడం వలన ప్రమాదాలు జరగవచ్చు భారీ వర్షాలు కురిస్తే ప్రజల రాకపోకలకు చాలా ఇబ్బంది జరుగుతుంది కల్వర్టు పనుల పైన ఎమ్మెల్యే దృష్టి సారించి పనులను తొందరగా నాణ్యవంతంగా చేపించాలని కోరారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్వి జిల్లా నాయకులు గంగాసాని రమణారెడ్డి గ్రామ శాఖ అధ్యక్షులు రత్నాకర్ రెడ్డి బొల్లే రాజయ్య పని వెంకటేష్ బోజే లింబయ్య రాకేష్ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## అటల్ బిహారీ వాజ్‌పేయికి బిజెపి నేతల నివాళులు

వేములవాడ టౌన్ ప్రభాతవార్త:



భారత మాత ముద్దుబిడ్డ, భారత మాజీ ప్రధాన మంత్రి అటల్ బిహారీ వాజ్‌పేయి వర్ధంతి సందర్భంగా వేములవాడ పట్టణ బీజేపీ శాఖ ఘనంగా నివాళులు అర్పించింది.ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు రాపల్లి శ్రీధర్ మాట్లాడుతూ బీజేపీ పార్టీ రెండు ఎంపీలతో ప్రారంభమైన జైత్రయాత్రను ముందుండి నడిపిన మహనీయుడు వాజ్‌పేయి. నేడు 400 సీట్ల విజయయాత్ర సాధించేలా మార్గం వేసిన మహోన్నత నాయకుడు. ఆయన వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించడం సంతోషకరం అన్నారు.ప్రతాపరామకృష్ణ మాట్లాడుతూ అఖండ భారతాన్ని అన్ని దేశాలతో పోటీపడే స్థాయికి తీసుకెళ్లిన గొప్ప రాజకీయవేత్త వాజ్‌పేయి. నేడు మోదీ నాయకత్వంలో భారతం ముందుకు పోవడానికి ఆయన వేసిన పునాది ఎంతో గొప్పది అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రేగుల మల్లికార్జున్, వాసు, మల్లేశం యాదవ్, బచ్చు వంశీ, రేగుల శ్రీకాంత్, బిల్లా కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

చందుర్తి ఆగస్టు 16 ప్రభాతవార్త:



చందుర్తి మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో శనివారం శ్రీ కృష్ణ జన్మదిన వేడుకలు ఘనంగా ప్రజలు జరుపు కున్నారు. మండల కేంద్రంలో యాదవ సంఘం ఆధ్వర్యంలో యాదవ యువకులు ఉట్టి కొట్టడం ఆనందోత్సవాలతో జరుపుకున్నారు. మండలంలోని తదితర గ్రామాల్లో ప్రజలు భక్తి శ్రద్ధలతో వేడుకలను జరుపు కున్నారు.

## 18న జిల్లాకు రెజంగ్ల రాజ్ కలశ యాత్ర



పెద్దపల్లి, ప్రభాతవార్త.

ఈ నెల 18న రెజంగ్ల రజ్ కలశ యాత్ర పెద్దపల్లి జిల్లాకు రానుందని అఖిల భారత యాదవ మహాసభ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారం తిరుపతి యాదవ్, అఖిల భారత యాదవ మహాసభ పెద్దపల్లి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సంధనవేణి రాజేందర్ యాదవ్, యాదవ చారిటబుల్ ట్రస్ట్ గౌరవ అధ్యక్షులు తమ్మడబోయిన ఓదెల యాదవ్ తెలిపారు. అఖిల భారత యాదవ మహాసభ పెద్దపల్లి జిల్లా శాఖ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు మేకల మల్లేశం యాదవ్ అధ్యక్షతన యాదవ చారిటబుల్ ట్రస్ట్ కేంద్ర కార్యాలయంలో శనివారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతీయ కమిటీ దేశవ్యాప్తంగా రెజంగ్ల రజ్ కలశ యాత్ర ఏప్రిల్ 13న బీహార్లో ప్రారంభమై వివిధ రాష్ట్రాలలో కొనసాగిస్తూ ఈనెల 9న తెలంగాణ రాష్ట్రంలో ప్రవేశించడం జరిగిందన్నారు. ఈ యాత్ర 18న సోమవారం ఉదయం 10 గంటలకు పెద్దపల్లి జిల్లాలో ప్రవేశించి 11 గంటలకు పెద్దపల్లి జెండా చౌరస్తా నుండి యాత్రగా పెద్దపల్లి బస్టాండ్ వరకు కొనసాగుతుందని చెప్పారు. పెద్దపల్లి జిల్లాలో ఉన్న యాదవ కుల బాంధవులు అందరూ పెద్దపల్లి జెండా చౌరస్తా చేరుకొని యాత్రను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్టేట్ కౌన్సిల్ మెంబర్ చిలారపు పర్వతాలు యాదవ్, యువజన విభాగం మాజీ జిల్లా అధ్యక్షుడు రాజం మహంత కృష్ణ యాదవ్, యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు అట్ల సాగర్ యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెత్తుల నాగరాజు యాదవ్, జిల్లా ఉపాధ్యక్షులు బత్తిని లక్ష్మణ్ యాదవ్, జిల్లా కార్యదర్శి ధారవేణి పోచం యాదవ్, ఆసరి రాయమల్లు యాదవ్, లింగయ్య యాదవ్, తదితరులు పాల్గొన్నారు. అనంతరం శ్రీ కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. శ్రీకృష్ణుని ప్రతిమకు పూలమాల వేసి ప్రత్యేక పూజలు చేశారు.

## గని ప్రమాదంలో మరణించిన కార్మికుల డిపెండెంట్‌లకు సూటబుల్ జాబ్ ఇవ్వాలి



గోదావరిఖని, ప్రభాతవార్త.

సింగరేణి గని ప్రమాదంలో మరణించిన కార్మికుల డిపెండెంట్‌లకు సూటబుల్ జాబ్ ఇవ్వాలని గుర్తింపు సంఘం ఎఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి వైవి రావు డిమాండ్ చేశారు. సింగరేణిలో అకస్మాత్తుగా జరిగే గని ప్రమాదాల్లో ఎవరైనా కార్మికులు మరణిస్తే వారి కుటుంబ సభ్యుల్లో ఒకరికి సూటబుల్ జాబ్ ఇస్తామని ఒప్పుకొని రెండు సంవత్సరాలు గడిచినా ఇంత వరకు వారికి యాజమాన్యం సూటబుల్ జాబ్ ఇవ్వకుండా వారిని మానసికంగా వేధింపులకు గురి చేయడం దుర్మార్గమైన చర్య అని పేర్కొన్నారు. వారికి వెంటనే యాజమాన్యం స్పందించి ఒప్పుకున్న ప్రకారం యాజమాన్యం సూటబుల్ జాబ్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. 2023 జ్యూలై 25న రెండవ షిఫ్ట్ లో అడ్రియాల ఏరియా పరిధిలో ఉన్న అడ్రియాల లాంగ్ వాల్ ప్రాజెక్టు మైన్‌లో జరిగిన ప్రమాద సంఘటనలో బూర్ల సారయ్య అనే కార్మికుడికి ఓస్ పైపు చెస్ట్‌కు తగిలి అక్కడికక్కడే మరణించడం జరిగిందని, ఆనాడు ఏఐటియుసి యూనియన్ సారయ్య కుమారుడికి సూటబుల్ జాబ్ ఇచ్చేవరకు డెడ్ బాడీ తీయమని మేనేజ్మెంట్ కు చెప్పడం జరిగిందని , అప్పటి ఏపిఏ జనరల్ మేనేజర్ వెంకటేశ్వర రావు సారయ్య కుమారుడుకి సూటబుల్ జాబ్ ఇస్తామని ఒప్పుకోవడం జరిగిందని ఆయన గుర్తు చేశారు. ఇప్పటికీ రెండు సంవత్సరాలు గడిచినా ఈ రోజు వరకు సారయ్య కుమారుడికి యాజమాన్యం సూటబుల్ జాబ్ ఇవ్వలేదని ఆయన ఆరోపించారు. అతనికి సూటబుల్ జాబ్ ఇవ్వలేదని తెలుసుకుని సారయ్య ఇంటికి వెళ్లి వివరాలు తెలుసుకొని యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తామని, వారి కుటుంబ సభ్యులకు చెప్పడం జరిగిందని ఆయన అన్నారు. యాజమాన్యం ఇప్పటికైనా స్పందించి సారయ్య కుమారునికి సూటబుల్ జాబ్ ఇవ్వాలని, లేనిపక్షంలో తర్వాత జరిగే పరిణామాలకు మేనేజ్మెంట్ పూర్తి బాధ్యత వహించాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు.

## పెద్దాపూర్ లో నిరుపేద కుటుంబానికి చేయూత



జూలపల్లి,ప్రభాతవార్త:

జూలపల్లి మండలం పెద్దాపూర్ గ్రామానికి చెందిన మామిడిపల్లి వినోద ఇంటి పైకప్పు సరిగ్గా లేకుండా ఇల్లు శిథిలావస్థలో ఉండి వర్షాలకు ఇబ్బంది పడుతూ,నిలువ నీడ లేక సతమతమవుతున్న విషయం స్థానిక నాయకుల ద్వారా తెలుసుకున్న రఘువీర్ సింగ్ శనివారం నేనున్న స్వచ్ఛంద సేవ సేవా సంస్థ సభ్యుల ద్వారా తాటిపత్రిని అందించి ఆ పేదింటి ఆడబిడ్డకు అండగా ఉంటామని తెలియజేయడమే కాకుండా, వారికి ఉండటానికి నూతన ఇంటిని మంజూరు చేసి ప్రభుత్వం ఆదుకోవాలని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పెద్దాపూర్ బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పూరెల్ల గంగయ్య గౌడ్,నాయకులు తొగరు శ్రీనివాస్, గడ్డమీది శ్రీనివాస్,కళ్ళెపల్లి అంజయ్య,మద్దెల నరేష్,దాడి నాగరాజు,ఆషాడపు స్కైలాబ్,పల్లె సురేష్ గౌడ్,పులిపాక రమేష్, మామిడిపల్లి విజయ్,వడ్లూరి తిరుపతి తో పాటు నేనున్న స్వచ్ఛంద సేవ సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

## సింగరేణి ఆర్జీ I పర్సనల్ మేనేజర్‌కు వినతి



గోదావరిఖని, ప్రభాతవార్త.

సింగరేణి ఆర్జీ 1 పర్సనల్ మేనేజర్‌కు గోదావరి లోయ బొగ్గు గని కార్మిక సంఘం నాయకులు శనివారం వినతి పత్రాన్ని అందజేశారు. గోదావరి లోయ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఈ.నరేష్ మాట్లాడుతూ మెడికల్ బోర్డు దరఖాస్తు దారుల వారసులకు కారుణ్య నియామక ఉద్యోగాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మెడికల్ బోర్డులో జరిగిన అవకతవకలను సరిచేసి అనారోగ్యంతో ఉన్న వాళ్లను అన్‌పిట్ చేయాలని డిమాండ్ చేశారు. 55 మంది కార్మికులు దీర్ఘకాలిక జబ్బులతో కంపెనీ హాస్పిటల్‌లో వైద్యం తీసుకుంటూ నిత్యం మందులతో జీవితం గడుపుతున్నారని 31.7.2025న మెడికల్ బోర్డుకు హాజరైన వారిలో 5 గురిని అన్ఫిట్ చేసి మిగిలిన వారిని తిరస్కరించారని అన్నారు. బోర్డు ఫిట్ చేసిన వారిలో తీవ్ర గుండె జబ్బులు, మూత్రపిండాలు, ఊపిరితిత్తులు,పక్షవాతం తదితర అనేక రక్కాలెన జబ్బులతో విధులకు హాజరుకాలేని కార్మికులను సహితం విధులకు హాజరు కావాలని చెప్పడం అసహజమైనదని, మానవత్వానికి వ్యతిరేకమైనదన్నారు. జబ్బులతో బాధపడేవారు విధులకు గైర్హాజరు అయ్యే వృద్ధుల కన్నా నవ యువక్కులైన వారి వారసులకు ఉద్యోగం ఇస్తే ఉత్పత్తి, ఉత్పాదకత పెంచడానికి అవకాశం ఉంటుందని కంపెనీ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుంటే యాజమాన్యం ఇందుకు పూనుకునేదని వారు అన్నారు. కార్మికులను కుదించాలనే యాజమాన్యం కుట్రలో భాగంగా కార్మికులను మానసిక,శారీరక వేధింపులకు గురిచేయడం కార్మిక వ్యతిరేకమైనదన్నారు. ఈ విషయంలో యాజమాన్యం కాలయాపన చేసినట్లయితే ఇది సింగరేణి వ్యాపిత సమస్యగా మారి ఆందోళనకు దారితీస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రామగుండం రీజియన్ కార్యదర్శి ఈదునూరి రామకృష్ణ, నాయకులు ఐ.రాజేశం, ఆర్జీ 1 అధ్యక్షులు ఎస్.ప్రసాద్, నాయకులు పి.మొండయ్య, ఎ.చంద్రయ్య, గుండేటి మల్లేశం, చింతల శేఖర్, ఎన్‌సి బాబు, అవినాష్ పాల్గొన్నారు.

## ఓసిపి 5లో మల్టీ డిపార్ట్‌మెంటల్ సమావేశం

గోదావరిఖని, ప్రభాతవార్త.

సింగరేణి ఆర్జీ 1 పరిధిలోని ఓసిపి 5లో ఇన్‌ఛార్జి జిఎం చిలక శ్రీనివాస్ ఆధ్వర్యంలో మల్టీ డిపార్ట్‌మెంటల్ సమావేశం జరిగింది. మల్టీడిపార్ట్మెంట్ కమిటీ సభ్యులు వివిధ అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సింగరేణిలోని గనులు, వాటి పని తీరు గురించి వివరించారు. ఉత్పత్తి, ఉత్పాదకత, బొగ్గు రవాణా, నెలల వారిగా నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి, రవాణా సాధించుటకు ప్రణాళికల గురించి తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరం ఆర్జీ 1 ఏరియాకు నిర్దేశించిన ఉత్పత్తిని సాధించేందుకు తీసుకోవాల్సిన ప్రణాళికల గురించి వివరించారు. అనంతరం ఉద్యోగులందరిచే రక్షణ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎజిఎం ఐఈడి ఆంజనేయులు, ప్రాజెక్ట్ ఆఫీసర్ డి.రమేష్, అధికారులు ఎ.ఆంజనేయులు, పి.రమేష్, ఏరియా ఇంజనీర్, డి రమేష్ బాబు, అనిల్ గబాలే, ఎం.రవీందర్ రెడ్డి, పొనగోటి శ్రీనివాస్, పెరుమాళ్ల శ్రీనివాస్, గుర్రం ప్రభుదాస్, నాగరాజు తదితరులున్నారు.

మంథని వార్త

## పశువుల సంతను తలపిస్తున్న ప్రధాన చౌరస్తా

### –పట్టించుకోని మున్సిపాలిటీ యంత్రాంగం

మంథని ప్రభాతవార్త:



మంథని ప్రధాన చౌరస్తా పశువుల సంతను తలపిస్తుంది. మున్సిపాలిటీ యంత్రాంగం పట్టించుకోవడం లేదని ప్రజానీకం తమ అసహనం వ్యక్తం చేస్తున్నారు. రానున్న రోజుల్లో ఇంకేదైనా పెద్ద ప్రమాదం జరిగినప్పుడు దానికి బాధ్యులు మున్సిపాలిటీ అధికారులే బాధ్యత వహించాల్సి ఉంటుందనే విషయం వారు మరిచినట్లు ఉన్నారని చర్చించుకుంటున్నారు. మంథని పట్టణంలోని ప్రధాన కూడలి అంబేద్కర్ చౌరస్తాలో ఎప్పుడు రద్దీగా నిత్యం భారీ వాహనాలు, ప్రజలు నిత్యం రాకపోకలు సాగిస్తుంటారు. కానీ ఈ ప్రధాన చౌరస్తాను చూస్తుంటే మంథని మున్సిపాలిటీ యంత్రాంగం జవాబుదారు లేనితనం, నిర్వాహన చూస్తుంటే పశువుల సంతాను తలపిస్తుంది. అసలు ఈ ఆవుల మందలు ఎవరివి.? వీటికి యజమానులు ఎవరు.? వీటి పోషణ ఎవరు చూసుకుంటున్నారు.? అనేది మున్సిపల్ యంత్రంగానికి, మంథని ప్రజానీకానికి అంతుచిక్కని సమస్యగా మారింది. ఈ మున్సిపల్ యంత్రాంగం, అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తనట్లు, ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు.

## మంథనిలో ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

మంథని ప్రభాతవార్త:





ఆధ్యాత్మిక కేంద్రంగా ప్రసిద్ధిగాంచిన మంథని పట్టణంలో శనివారం శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని శ్రీ రాధాకృష్ణ ఆలయం, శ్రీ లక్ష్మీ ్మ నారాయణ స్వామి, శ్రీ కోదండ రామాలయంలో వేదమంతాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయాలు భక్తుల సందర్శనతో పండుగ వాతావరణం నెలకొంది. అలాగే పట్టణంలోని పాఠశాలల్లో చిన్నపిల్లలు రాధాకృష్ణుల వేషధారణలో కనువిందు కలిగించారు.




# అధికారులు అప్రమత్తంగా ఉండాలి

### జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్

ధర్మపురి, ప్రభాతవార్త:

భారీ వర్షాలు కురుస్తుండడంతో గోదావరి నది ప్రవాహం పెరిగిందని, ప్రజలకు ఎలాంటి నష్టం జరగకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గత రెండు రోజుల నుండి కురుస్తున్న భారీ వర్షాల కారణంతో స్థానిక గోదావరి నదీ ప్రవాహం పెరగడంతో కలెక్టర్ శనివారం స్థానిక అధికారులతో కలిసి గోదావరి తీరాన్ని పరిశీలించారు. అనంతరం రాయపట్నం గ్రామంలోని వంతెనపై నుండి నదీ ప్రవాహాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధర్మపురి గోదావరి నదిలో స్నానాలు ఆచరించే భక్తులు జాగ్రత్తలు పాటించాలని, నదిలోనికి వెళ్లకూడదని సూచించారు. వివిధ శాఖల అధికారులు సమన్వయంతో ప్రజలను అప్రమత్తం చేయాలని, ఎలాంటి ప్రాణ,ఆస్తి నష్టం జరగకుండా ముందు జాగ్రత్త చర్యలు



తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. విద్యుత్ ప్రమాదాలు చోటు చేసుకోకుండా తగిన చర్యలు తీసుకోవాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట ఆర్డిఒ మధుసూదన్, స్థానిక తహసిల్దార్ శ్రీనివాస్,సిఐ రాం నర్సింహారెడ్డి, ఎస్ఐ ఉదయ్ కుమార్ తదితరులున్నారు.




## చిన్నారి చికిత్సకు ఆర్థిక సహాయం

గొల్లపల్లి, ప్రభాతవార్త :

మండలంలోని మల్లన్న పేటకు చెందిన భీమ జల, రమేష్ లకు ఇటీవల కుమారుడు జన్మించాడు అప్పుడే పుట్టిన బాబు తీవ్ర అనారోగ్యంతో బాధపడుతుండగా చికిత్స కు అధిక మొత్తం లో ఖర్చు అవుతుండగా వారి ఆర్థిక పరిస్థితి గమనించిన మల్లన్న పేటకు చెందిన ముత్యాల స్వామి పదివేల 500 రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. స్వామి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు తన సొంత ఖర్చులతో నిర్వహిస్తున్నానని అట్టి ఉత్సవానికి కేటాయించిన డబ్బులను బాబు చికిత్సకు అందించటం జరిగిందన్నారు.

## ఇల్లు కూలిన బాధితురాలుకు ఆర్థిక సాయం

ధర్మపురి, ప్రభాతవార్త:



భారీ వర్షాల కారణంతో ధర్మపురి పట్టణంలోని బోయవాడకు చెందిన ఓ బాధితురాలి ఇల్లు కూలిపోవడంతో ప్రభుత్వ పక్షాన తక్షణ సాయం కింద రూ.16500 పంపిణీ చేశారు.రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంతో స్థానిక బోయవాడలోని సాయిని అనసూర్యకు చెందిన ఇల్లు కూలిపోవడంతో ప్రకృతి విపత్తులకు సంబంధించి ప్రభుత్వ పక్షాన స్థానిక తహసిల్దార్ శ్రీనివాస్ శనివారం బాధితురాలు ఇంటికి వెళ్లి ఇట్టి సాయాన్ని అందజేశారు.

## నృసింహుడిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే గణేష్ గుప్తా

ధర్మపురి ,ప్రభాతవార్త:

ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయాన్ని నిజామాబాద్



అర్బన్ మాజీ ఎమ్మెల్యే గణేష్ గుప్తా శనివారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అర్చకులు, వేద పండితులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి శేషవస్త్రంతోపాటు ప్రసాదాన్ని ఆయనకు అందించారు. అనం తరం దేవాలయంలోని అన్ని ఆలయాలను ఆయన దర్శించుకుని పూజల్లో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ జక్కు రవీందర్, ఆలయ ఈవో శ్రీనివాస్, జగిత్యాల కళాశ్రీ సంస్థ నిర్వాహకులు గుండేటి రాజు, దేవస్థానం పాలక మండలి సభ్యులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన ముత్యాల జగన్ రెడ్డి

తిమ్మాపూర్, ప్రభాత వార్త:

మండల పరిధిలోని గన్నేరువరం, ఖాసీంపేట్ గ్రామాలలో ఇటీవల మృతి చెందిన పబ్బతి చంద్రయ్య, మీనం రాజేల్లయ్య మరియు కంసాని రాజవ్వ, బత్తుల సాగర్, నగునూరి లచ్చమ్మ గార్ల కుటుంబాలను శనివారం మానకొండూరు బిజెపి అసెంబ్లీ కన్వీనర్ ముత్యాల జగన్ రెడ్డి నాయకులతో కలిసి పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు అనంతరం వారి కుటుంబాలకు ఎం జే ఆర్ యువ ఫౌండేషన్ తరపున ఒక్కో కుటుంబానికి 25 కిలోల బియ్యం,5 లీటర్ల నూనెను అందజేశారు. వారి కుటుంబాలకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఆయన వెంట నాయకులు నగునూరి శంకర్ ,మునిగంటి సత్తయ్య, గడ్డం సుమిత్ రెడ్డి, తాళ్లపల్లి పర్శరాము గౌడ్, బుర్ర శ్రీనివాస్, వీరగోని వెంకటేష్, బామండ్ల రాజు,నందికొండ సురేందర్ రెడ్డి,గుంటి అంజి, సుమన్, బామండ్ల వంశీ పాల్గొన్నారు.

## బాధితుడు కుటుంబానికి ఎల్ఓసిని అందించిన మంత్రి

ధర్మపురి, ప్రభాతవార్త:



అనారోగ్యంతో బాధపడుతున్న ఓ యువకుడి వైద్యం కోసం రూ.2.50 లక్షల విలువగల ఎల్ ఓ సి ని రాష్ట్ర ఎస్సీ సంక్షేమ శాఖ మంత్రి లక్ష్మణ్ కుమార్ శనివారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బాధితుడి కుటుంబ సభ్యులకు అందజేశారు. ధర్మపురి మండలం, రాజారం గ్రామానికి చెందిన అభిలాష్ అనే యువకుడు అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాదులోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. వైద్యం కోసం ఆర్థికంగా ఇబ్బందులు పడుతుండగా వైద్యం కోసం ఎల్ ఓ సి ని అభిలాష్ కుటుంబ సభ్యులకు మంత్రి అందజేశారు. అభిలాష్ కు మెరుగైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకుంటానని వారికి మంత్రి హామీ ఇచ్చారు. మంత్రి వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు వేముల రాజేష్, రంగు అశోక్ లు ఉన్నారు.

## ఉపాధి నిమిత్తం వెళ్లి దుబాయ్‌లో చిక్కుకున్న ఎండపల్లి వాసి

### -స్వగ్రామానికి తీసుకురావాలని వేడుకోలు

ఎండపల్లి ప్రభాతవార్త:



ఉన్న ఊరిలో ఉపాధి కరువై కుటుంబ సభ్యుల పోషణ భారమై, యువత విదేశాల్లో ఉద్యోగాలను ఉపాధిని ఎంచుకుంటున్నారు, ఏజెంట్లు చెప్పే మోసపూరిత మాటలు విని లక్షల రూపాయలు వారికి ఇచ్చి గల్ఫ్ బాట బట్టి మోసపోతున్నారు అక్కడ పడే కష్టాలకు అంతే లేనట్టుగా వారి బాధలు సంఘటన పలువురిని కలిచి వేస్తుంది, వివరాల్లోకి వెళితే ఎండపల్లి మండల కేంద్రానికి చెందిన మంతెన కిరణ్ ఉపాధి నిమిత్తం గల్ఫ్ దేశాలకు వెళ్లి ,ఏజెంట్ చేతిలో మోసపోయి చాలా ఇక్కట్లు పడి వారం నుంచి తప్పించుకొని రహస్యంగా అక్కడి నుండి వీడియో కాల్ ద్వారా కుటుంబ సభ్యులకు సమాచారం అందిస్తూ, స్వగ్రామానికి రప్పించాలని లబోదిబో అంటూ తెలంగాణ ప్రభుత్వాన్ని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని,సంక్షేమ శాఖ మంత్రి,అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ని, కుటుంబ సభ్యులు వేడుకుంటున్నారు

## సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శిగా భూమేశ్వర్

పెగడపల్లి, ప్రభాతవార్త:



సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శిగా జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలం కీచులాటపల్లి గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు ఇరుగురాల భూమేశ్వర్ ను రెండవసారి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కోరుట్లలో జరిగిన ఎన్నికల్లో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా భూమేశ్వర్ మాట్లాడుతూ రెండవసారి సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎన్నుకున్న కార్యవర్గానికి, అగ్ర నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## భారీ వర్షాలతో పెరిగిన గోదావరి నీటిమట్టం

**-మునిగిన లో లెవెల్ వంతెన**

**-ధర్మపురి,జగిత్యాల మధ్య నిలిచిన రాకపోకలు**

ధర్మపురి, ప్రభాతవార్త:



గత రెండు రోజులుగా కురిసిన భారీ వర్షాల కారణంతో ధర్మపురి గోదావరి నీటిమట్టం పెరగడంతోపాటు పలు చోట్ల వాగులు నీట మునిగిపోయాయి. గోదావరి నదిలో వరద నీరు చేయడంతో పాటు కడెం ప్రాజెక్టు నుండి నీటిని వదలడంతో నది ప్రవాహం పెరిగింది. అలాగే మండలంలోని ఆక్సాయి పల్లె వద్ద జాతీయ రహదారిపై గల లో లెవెల్ వంతెన నీట మునగడంతో ధర్మపురి, జగిత్యాల మధ్య రాకపోకలు శనివారం నిలిచిపోయాయి.స్థానిక సిఐ రాం నర్సింహారెడ్డి ఉదయం వేళలో ఎస్సైలు ఉదయ్ కుమార్,రవికుమార్ లతో కలిసి గోదావరి తీరాన్ని సందర్శించి నది తీరం వద్ద ఉన్న ప్రజలను అప్రమత్తం చేశారు. అత్యవసర పరిస్థితుల్లో 100 నంబర్ కు కాల్ చేయాలని సిఐ సూచించారు.

## ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

ఎండపల్లి ప్రభాతవార్త:



మండలంలో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి , మండలంలోని రాజారాంపల్లి వివేకానంద చౌరస్తా వద్దకు హిందూ బాంధవులు ,భక్తులు ధ్వని చప్పుళ్ళు తో ఊరేగింపుగా విచ్చేసి శ్రీకృష్ణుని చిత్రపటానికి పాలాభిషేకం చేశారు అలాగే దేవాలయాలు, నివాసాల్లో వేడుకలు ఘనంగా జరిపారు. శనివారం ఆయా దేవాల యాలు, నివాసాల్లో ఉదయం నుంచి అర్చనలు, అభిషేకాలు, వస్త్రాలం కరణ, వివిధ రకాల పుష్పాలు, తులసీ మాలలతో అందంగా అలంకరించారు. అనంతరం శ్రీ కృష్ణ పరమాత్ముడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

గొల్లపల్లి, ప్రభాతవార్త :

శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా గొల్లపల్లి మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ వద్ద ఆదర్శ యూత్ ఆధ్వర్యంలో యువకులు ఉట్టి కట్టారు.యువకులు ఆనందంగా నీళ్ల చల్లుకుంటూ ఒకరి పై ఒకరు గ్రూప్ గా నిలబడి ఉట్టి కొట్టారు.శ్రీ కృష్ణుడు బాల్యంలో వెన్న దొంగతనం చేసిన జ్ఞాపకార్థం ఈ ఉత్సవం జరుపుకుంటారు. ఈ ఉట్టిలో పెరుగు, పాలు, పసుపు కొమ్ములు, నాణేలు, పువ్వులు,మొక్క జొన్న కంకులు డబ్బులు కట్టారు. యువకులు ఉత్సాహంగా పాల్గొని ఉట్టిని కొట్టారు అనంతరం యువకులు ఉత్సాహంగా డాన్సులు చేశారు.ఈ కార్యక్రమాన్ని చూడటానికి గ్రామస్తులు ,మహిళలు, యువతీ, యువకులు తరలివచ్చారు.

# మూడు రంగుల జెండా సాక్షిగా... సీఎం పచ్చి అబద్దాలు మాట్లాడారు

-కాళేశ్వరంపై గోబెల్ ప్రచారం ఆపండి రేవంత్ రెడ్డి
-కాళేశ్వరం ప్రాజెక్టు భేషుగ్గా ఉంది
-కేవలం మేడిగడ్డలో మూడు పిల్లర్లు మాత్రమే కుంగాయి
-ఆ పిల్లర్లు రిపేర్ చేస్తే సరిపోతుంది
-20 నెలలుగా సీఎం రేవంత్ రెడ్డి ఏం చేస్తున్నారు
-వాస్తవాలు చూపించాలనే నేను గాయత్రి పంపు హౌస్ కు వచ్చా
-మాజీ ఎం.పీ. బోయినపల్లి వినోద్ కుమార్



చొప్పదండి/రామడుగు ప్రభాతవార్త:

పంద్రాగస్టు రోజున, మూడు రంగుల జెండా సాక్షిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పచ్చి అబద్దాలు మాట్లాడారని బీ.ఆర్.ఎస్. పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు, మాజీ ఎం.పీ. బోయినపల్లి వినోద్ కుమార్ అన్నారు.శనివారం కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గంలోని గాయత్రి పంపు హౌస్ ను వినోద్ కుమార్ సందర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన గాయత్రి పంపు హౌస్ జల కళతో నిండుగా ఉండటాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి చూపించాలనే హైదరాబాద్ నుంచి ప్రత్యేకంగా ఇక్కడికి వచ్చినట్లు వినోద్ కుమార్ తెలిపారు.ఈ సందర్భంగా వినోద్ కుమార్ విలేకరులతో మాట్లాడుతూ.. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన లక్ష కోట్ల విలవైన పలు ప్రాజెక్టులన్నీ గోదావరిలో కొట్టుకుని పోయాయని సీఎం రేవంత్ రెడ్డి చెప్పడం పచ్చి అబద్ధం అని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాటలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఆయన చెప్పారు.కాళేశ్వరంపై గోబెల్ ప్రచారం ఆపాలని, అబద్దాలు ఒకటికి వందసార్లు మాట్లాడితే అది నిజం అవదన్న వాస్తవాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గ్రహించాలని వినోద్ కుమార్ సూచించారు.కాళేశ్వరం ప్రధాన ప్రాజెక్టు భేషుగ్గా ఉంది... కేవలం మేడిగడ్డలో మూడు పిల్లర్లు మాత్రమే కుంగాయి. రూ. 80 వేల కాళేశ్వరం ప్రాజెక్టులో మేడిగడ్డలో మూడు పిల్లర్లు కుంగడం వల్ల దాదాపు రూ. 300 కోట్లకు మించి నష్టం జరగలేదు. ఆ పిల్లర్లను రిపేర్ చేస్తే సరిపోతుంది. కానీ 20 నెలలుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రిపేర్స్ చేయించకుండా ఏం చేస్తున్నట్లు అని వినోద్ కుమార్ సూటిగా ప్రశ్నించారు.వర్షాలతో కాళేశ్వరం ప్రధాన ప్రాజెక్టు కింద ఉన్న మిడ్ మానేరు, లోయర్ మానేరు, రంగనాయక సాగర్, మల్లన్న సాగర్, కొండ పోచమ్మ ప్రాజెక్టులకు నిలు నింపుతే నిండుగా జల కళతో ఉంటాయి.. చూడండి అని వినోద్ కుమార్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సూచించారు. వాస్తవాలు చూపించాలనే నేను గాయత్రి పంపు హౌస్ కు వచ్చానని, రాజకీయాలు చేసుకుందాం, విమర్శలు గుప్పించుకుందాం. కానీ కాళేశ్వరం ప్రాజెక్టుపై ఇంత పచ్చి అబద్దాలు ఆడటం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఏ మాత్రం తగదు అని వినోద్ కుమార్ స్పష్టం చేశారు.కాళేశ్వరం కింద ఉన్న ప్రాజెక్టులు వర్షానికి నిండితే మీ ప్రభుత్వమే, మీ ఇంజనీర్లే గత మూడు రోజులుగా కష్టపడి ఈ ప్రాజెక్టు నీటిని మిడ్ మానేరు, లోయర్ మానేరు ప్రాజెక్టులలో నింపుతున్నారని, వచ్చే వర్షా కాలం, యాసంగిలో ఈ నీళ్ళే పంటలకు కీలకం అవుతాయని వినోద్ కుమార్ పేర్కొన్నారు. కాళేశ్వరం కింద ఉన్న ప్రాజెక్టులలో ఉన్న నీళ్ల వల్లే పంటలు భారీగా పండాయని, ఈ వాస్తవం సీఎం మర్చిపోయి కాళేశ్వరం నీళ్ల లేకున్నా పంటలు పండాయని చెప్పడం సరి కాదని వినోద్ కుమార్ వివరించారు.ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు సుంకె రవిశంకర్ గారు, మాజీ శాసన మండలి సభ్యులు నారదాసు లక్ష్మణరావు గారు, పీఏసీఎస్ చైర్మన్ వీర్ల వెంకటేశ్వర్రావు గారు, మాజీ లైబ్రరీ చైర్మన్ రవీంద్రరెడ్డి గారు,బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు జితేందర్ రెడ్డి వెంకట్రావుపల్లి మాజీ సర్పంచ్ జవాజి శేఖర్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య తెలంగాణ లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం కృషి

**ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

భీమారం, ప్రభాతవార్త :



ఆరోగ్య తెలంగాణ లక్ష ్యంగా ప్రజా ప్రభుత్వం ముందుకు పోతుందని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. శనివారం భీమారం మండలంలోని దేశాయిపేట రెడ్డి సంఘంలో మేడిపల్లి, భీమారం మండలాల్లో అర్హులైన 46 మంది లబ్ధిదారులకు రూ. 15 లక్షల 2వేల విలువ గల ముఖ్యమంత్రి సహాయ నిది చెక్కులను రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశాయిపేట గ్రామంతో విడదీయరాని అనుబంధం ఉందన్నారు. రైతుల కోసం ఎరువుల గోదామును మంజూరు చేశామని పనులు చివరి దశలో ఉన్నాయని, దేశంలోనే తెలంగాణ రాష్ట్రం మెడికల్ హబ్‌గా మారిందన్నారు. వైద్య, ఆరోగ్య రంగంలో తెలంగాణ రాష్ట్రం సాధిస్తున్న ప్రగతి, ఇతర రాష్ట్రాలకు స్ఫూర్తిదాయకంగా మారిందని రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి బాధ్యతలు చేపట్టగానే రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచి ప్రజా ఆరోగ్య భద్రతపై ప్రభుత్వానికున్న చిత్తశుద్ధిని చాటుకున్నారని తెలిపారు. మన ప్రాంతంలో వివిధ ఆరోగ్య సమస్యలతో చికిత్స తీసుకున్న వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి, ఎల్ఓసి ల ద్వారా ఇప్పటి వరకు రూ. 22 కోట్ల పై చిలుకు మంజూరు చేయడం జరిగిందన్నారు. పేదలకు వైద్య పరంగా ఎలాంటి ఇబ్బందులూ తలెత్తకుండా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, గత ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా 10 సంవత్సరాలలో రూ.400 కోట్లు పంపిణీ చేస్తే ప్రజా ప్రభుత్వ ఏర్పడిన నాటినుండి నేటి వరకు రూ. 800 కోట్ల మేర లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరిగిందన్నారు. అనంతరం వెంకట్రావుపేట గ్రామం తాజా మాజీ సర్పంచ్ అంగడి ఆనంద్ జీర్స్ స్వచ్ఛంద సంస్థ ద్వారా చేపట్టే కార్యక్రమాలకు గాను ఇటీవల అమెరికాలోని టోలసో మెక్సికో యూనివర్సిటీ వారు అంబేద్కర్ ఇంటర్నేషనల్ అవార్డు అంబేద్కర్ ఇంటర్నేషనల్ అవార్డును ఎంపిక చేయడం పట్ల వారిని అభినందిస్తూ ప్రభుత్వ విప్ శ్రీనివాస్ ఘనంగా సత్కరించారు. రానున్న రోజుల్లో ఇలాంటి సేవా కార్యక్రమాలు మరిన్ని చేసుకుంటూ ముందుకు పోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో భీమారం కాంగ్రెస్ మండల అధ్యక్షులు సింగిరెడ్డి నరేష్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ మ్యాదం వినోద్, మాజీ ఎంపీపీ ఇజ్రయిల్, మాజీ సర్పంచులు, ఎంపీటీసీ లునాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రావణ మాసం వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్

**చందుర్తి ఆగస్టు 16 ప్రభాతవార్త:**

చందుర్తి మండల కేంద్రంలోని మోత్కరావుపేట కు వెళ్లే అటవీ ప్రాంత శివారులోని గట్టు పెరుమాళ్ళు హనుమాన్ ఆలయంలో శ్రావణ మాసం ఉత్సవాలను శనివారం ఘనంగా నిర్వహించారు. శ్రావణమాసం చివరి శనివారం కావడంతో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆలయంలో ప్రత్యేక పూజలను నిర్వహించారు. శ్రీ మహాలక్ష్మి ్మ ఆలయ కమిటీ చైర్మన్ బాసెట్టి భాస్కర్ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ను శాల తో ఘనంగా సత్కరించారు, శ్రావణమాసం చివరి శనివారం సందర్భంగా అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. గ్రామస్తుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్య క్రమంలో రుద్రంగి మార్కెట్ కమిటీ చైర్మన్ చెల్కల తిరుపతి, సిఐ వెంకటేశ్వర్లు, ఎస్సై రమేష్, నాయ కులు గొట్టే ప్రభాకర్, పులి సత్యం, చింత పంటి రామస్వామి నాయకులు నాగ రాజు, కత్తి శంకర్ , మోతే బాబు, మర్రి మల్లేశం, పిట్టల బాబు, అయిరినేని శ్రీనివాస్, దారం చంద్రం, మహేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.



# మహిళలు ఆర్థికంగా ఎదగాలి

-కలెక్టర్ సందీప్ కుమార్ ఝా
-గంభీరావుపేటలో ఎరువులు విత్తనాల దుకాణం ప్రారంభం

గంభీరావుపేట, ప్రభాతవార్త:



ప్రణాళిక బద్ధంగా వ్యాపారం చేస్తూ మహిళలు ఆర్థికంగా ఎదగాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు. శనివారము గంభీరావుపేట మండల కేంద్రంలో ఇందిరా మహిళా కింద విజయలక్షి ్మ గ్రామ సమైక్య మహిళా సంఘం ద్వారా ఏర్పాటుచేసిన ఎరువులు విత్తనాలు పురుగుమందుల విక్రయ కేంద్రాన్ని కలెక్టర్ ప్రారంభించారు. కోటి మంది మహిళలను కోటీశ్వరుడు చేయడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష ్యంగా జిల్లాలో ఇందిరా మహిళ శక్తి కింద జిల్లాలోని మహిళా సంఘాలకు క్యాంటీన్లు, డైరీ యూనిట్, కోడి పిల్లల పెంపకం, ఆర్టీసీ బస్సులు, పెట్రోల్ బంక్, ఇతర స్వయం ఉపాధి యూనిట్లను అందజేస్తున్నామని తెలిపారు. జిల్లాలో మొత్తం 23 దుకాణాలు మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్నట్లు అందులో భాగంగా పలు దుకాణాలు ప్రారంభిస్తున్నట్లు వివరించారు. ప్రణాళిక ప్రకారం వ్యాపారం చేసుకొని ఆర్థికంగా వృద్ధి చెందాలని సూచించారు. జిల్లాలో ఎక్కడ ఎరువుల కొరత లేదని తెలిపారు. ప్రారంభోత్సవం అనంతరం కలెక్టర్ దగ్గరుండి రైతులకు యూరియా బస్తాలను అందజేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కొమిరిశెట్టి విజయ, డీఆర్డీఓ శేషాద్రి, తహసిల్దార్ మారుతి రెడ్డి, మండల వ్యవసాయ అధికారి సలావుద్దీన్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హమీద్, జిల్లా ఉపాధ్యక్షులు కొమిరిశెట్టి తిరుపతి లతోపాటు అధికారులు మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# గీత భవన్‌లో శ్రీకృష్ణ జన్మాష్టమివేడుకలు

-వేషదారణతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన పిల్లలు

జగిత్యాల అర్బన్ ప్రభాత వార్త:



పట్టణంలోని టవర్ సర్కిల్ గీత భవన్ లో గీతా సత్సంగ్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో శ్రీకృష్ణ జన్మాష్టమివేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు.స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశి స్వామి వారికి పంచామృత అభిషేకాలు, అర్చనలు, విశేషమైన పూజలు చేశారు అనంతరం స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించి అర్చకులు శ్రీ కృష్ణ జన్మాష్టమి,కృష్ణ లీలల గురించి భక్తులకువివరించారు. ప్రత్యేక వేషదారణతో ఆకర్షణగా నిలిచిన చిన్న పిల్లలు పిల్లలతో ఊట్టి కొట్టి వారికి ప్రత్యేక మేమంటే అందించారు. ఈ కార్యక్రమంలో గీత సత్సంగ్ ట్రస్టు అధ్యక్షులు పంపాట్టి రవీందర్ మరియు ట్రస్ట్ సభ్యులు గుడికందుల వెంకన్న మరియు మాతలు పాల్గొన్నారు తదనంతరం స్వామి వారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

# సహకార సంఘాల కాలాన్ని ఆరు నెలల పొడిగింపు

-సీఎం రేవంత్ రెడ్డి ధన్యవాదాలు తెలిపిన చైర్మన్లు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



తెలంగాణ రాష్ట్రంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘుల పదవీ కాలాన్ని ఆరునెలలు పోడగించినందుకు గాను జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్‌ని వారి నివాసంలో కలిసి, తెలం గాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి,ఎమ్మెల్యేకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన జగిత్యాల నియోజకవర్గం పాక్స్ చైర్మన్ లు.ఈ కార్యక్రమంలో కేడీసీసీ జిల్లా మెంబర్ ముప్పాల రామచంద్రరావు,ఏనుగు మల్లారెడ్డి,పత్తిరెడ్డి మహిపాల్ రెడ్డి, ధీటి రాజిరెడ్డి, నరసింహారెడ్డి, గురునాథం మల్లారెడ్డి,రాజలింగం,ముత్యం రెడ్డి, తదితరులు పాల్గొన్నారు